RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 2 VOLUME : 2 | సంచిక : 314 ISSUE NO : 314 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | మంగళవారం, జూన్, 3, 2025 Tuesday, June,3,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /- |
|---|---|---|---|---|---|





## వరల్డ్ క్లాస్ ప్రమాణాలతో

# 'ఫోర్త్ సిటీ'

- కులగణన చేసిన దేశానికి ఆదర్శంగా నిలిచాం..
- పెట్టుబడులకు ఫ్యూచర్ సిటీ కేంద్ర బిందువు
- తెలంగాణ పోలీస్ నెంబర్‌వన్..
- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** విద్య మీద పెట్టే ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సికిం ద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించి న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా పోలీసుల నుంచి గౌరవ వంద నం స్వీకరించిన సీఎం అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడా రు. రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్స హించడానికే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.



## అమెరికాలో

# కాల్పుల మోత..

### యూదులపై ఫైర్ బాంబు దాడి

వాషింగ్టన్: అమెరికా వీధులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. లాస్ ఏంజెలెస్‌తోపాటు నార్త్ కరోలినాలో దుండగులు కాల్పులకు పాల్పడగా, కొలరాడోలో యూదులపై ఓ వ్యక్తి బాంబు దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనల్లో ముగ్గురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. నార్త్ కరోలినాలోని హికోరిలో ఓ ప్రైవేట్ ప్రాపర్టీలో జరిగిన కాల్పుల్లో ఒకరు మృతిచెందగా, 11 మంది గాయపడ్డారు. అదేవిధంగా లాస్ ఏంజెలెస్ నగరంలోని బాల్డివన్ పార్క్‌లో గుర్తు తెలియని వ్యక్తి తుపాకీతో కాల్పులకు దిగాడు.



## వర్షాల కారణంగా..

# కర్ణాటకలో 71 మంది మృతి

కర్ణాటక : ఏప్రిల్ 1 నుండి ఇప్పటివరకు కర్ణాటకలో వర్షాల కారణంగా మొత్తం 71 మంది మరణించారు. ఈ కాలంలో 48 పిడుగులు, తొమ్మిది చెట్లు కూలిపోయిన సంఘటనలు, ఐదు ఇళ్ళు కూలిపోయిన కేసులు, నాలుగు నీట మునిగిన సంఘటనలు, కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఒక విద్యుత్ షాక్ కేసు కూడా నమోదు అయింది.



## ఆ డాక్యుమెంట్ తెలంగాణకు

# భగవద్గీత

### గత పాలనలో తీవ్ర అన్యాయం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం,తెలంగాణ దిశ:** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ తెలంగాణకు ఒక భగవద్గీత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇది తెలంగాణ రూపురేఖలను మార్చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో అమరవీరులకు భట్టి విక్రమార్క నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ (బీఆర్ఎస్) పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని భట్టి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన భూభారతితో అనేక మంది రైతులు తమ భూములు కోల్పోయారని విమర్శించారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రైతుసమస్యలకు చెక్ పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న నిరంతర అభివృద్ధి మూలంగా రాష్ట్రంలో గరిష్ట విద్యుత్తు డిమాండ్ ఏర్పడి ఈ ఏడాది కొత్త రికార్డులు సృష్టించిందని 2024లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 16, 877 మెగావాట్లు కాగా ఏడాది గరిష్ట వీటితో డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరిందని చెప్పారు.



## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో

# ప్రభుత్వం ముందుకు సాగుతుంది

**సిద్దిపేట,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.

# అన్ని స్థాయిల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు సముచిత స్థానం

## - టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్






**హైదరాబాద్,జూన్ 02,(తెలంగాణ దిశ):** మహిళా కాంగ్రెస్ నేతలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. సోమవారం గాంధీ భవ న్‌లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల గాంధీ భవన్‌లో చోటు చేసుకున్న పరిణామాలను విశ్లేషించారు. ముఖ్యంగా మహిళా కాంగ్రెస్ నాయకురాలకు పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించే విషయాన్ని చర్చించా రు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ మహిళా నాయకురాళ్లను గౌరవిస్తూ తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి మహిళాలకు పదవులు కల్పించే విషయంలో తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీ నిత్యం అండగా నిలబడి ఉంటుందని అన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారెవరికైనా వేటు తప్పద న్నారు. రాజకీయాల్లో ఓపిక, కచ్చితత్వం, విలువలు అవసరమన్నారు. పిఏసీ, క్యాబి నెట్ స్థాయిలో అన్ని వర్గాలకూ సముచిత ప్రాతినిధ్యం కల్పించామన్నారు. మహిళా కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయ డానికి ప్రతి కార్యకర్త పాత్ర అమూల్య మన్నారు. ఈ సమావేశంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ నీలం పద్మ, పడమటి పావని, రాజనోళ్ల లక్ష్మి, మెరుగు సునీత తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఏర్పాటులో..

# బీజేపీదే కీలక పాత్ర

### కాంగ్రెస్, బీఆర్ఎస్లు ప్రజలను వంచించాయి బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీది కీలక పాత్ర అని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశాయని బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మూడు తరాల ఉద్యమ ఫలితంగా, వేలాది మంది బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడిందని, ఆ త్యాగాలను ఈ పార్టీలు మర్చిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, "69 ఉద్యమంలో 369 మంది విద్యార్థులను బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తెలంగాణ ఇచ్చింది మేమేనని చెప్పుకోవడం సిగ్గుచేటు" అని విమర్శించారు. నిజంగా ఇచ్చే ఉద్దేశం ఉంటే 69లోనే తెలంగాణ ఏర్పడేదని అన్నారు.

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

## వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి






**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 02, (తెలంగాణ దిశ) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి,అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి పట్నం మహేందర్ రెడ్డి పోలీసు గౌవర వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలఅమలు తీరును వివరిం చారు. జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడ కల్పించి వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించి, వారికి నమ్మకం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసురావటం జరిగిందని, రైతులకు భూ భారతి చట్టంపై అవగహన కల్పించేందుకు మంగళవారం నుంచి ఈ నెల 20వతేది వరకు జిల్లాలో అన్ని గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సద స్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిందని అన్నారు. ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు అర్హత మేరకు రూణాలు అందించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారిజీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతోప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరానికి రూ. 12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన నాలుగు కుటుంబాల సభ్యులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ఐదు మంది లబ్దిదారులకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రవేతలు ఎంపిక చేసిన నాణ్యమైన విత్తనాలను ఐదు మంది రైతులకు మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అంద జేశారు. జిల్లా నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఎంపికై ఉత్తమ ప్రతిభను కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించిన 17 మందిక్రీడాకారులకు సర్టిఫికెట్లు అందించారు. 2024-2025 సంవత్సరం లో పదవ తరగతిలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి, జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టిన ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ తో కలిసి అందించారు. భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరులు స్మారక చిహ్నం వద్ద తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డిలు పూల మాలలు వేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లాకళాకారులు ఆలపించిన తెలంగాణ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించా యి. ఈ వేడుకలలో డిఆర్ఓ హరిప్రియ, కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి,ఇంచార్జీ మైనార్టీ అధికారి జి.కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ ఎల్.రామ్మోహన్,వ్యవసాయ శాఖ ఎడిఎచంద్రకళ, డిఇఓ ఐ.విజయ కుమారి, యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాల్, సివిల్ సప్లై శాఖడియం. సుగుణబాయి,డిఎస్ ఓ శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ బి స్టేడియంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

## జాతీయ జెండా ఎగరవేసిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి






**హైదరాబాద్, జూన్ 02, (తెలంగాణ దిశ):** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఎల్‌బిస్టేడియంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దశాబ్దకాలం పాటు స్తబ్దతగా ఉన్న తెలంగాణ క్రీడారంగం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రీడారంగా అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తుందని తెలిపారు.

తెలంగాణ క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింప చేసేలా,విశ్వవ్యాప్తంగా తెలంగాణ క్రీడ ప్రతిభ వెలిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఒక ఏడాది కాలం నుండి తెలంగాణ క్రీడారంగం అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న రోజుల్లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, అనిత, సుజాత, పద్మావతి, వివిధ స్టేడియాల అడ్మినిస్ట్రేటర్లు కోచులు, మినిస్ట్రియల్ స్టాఫ్, క్రీడాకా రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇద్దరు వాహనాల దొంగలు అరెస్ట్..,

## రూ. 25 లక్షల విలువైన వాహనాలు స్వాధీనం


**కుత్బుల్లాపూర్, జూన్ 02, (తెలంగాణ దిశ):** వాహనాలను దొంగతనం చేసే ఇద్దరు పాత నేరస్తులను బాలానగర్ సిసిఎస్, జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసివారి నుండి రూ. 25 లక్షల విలువైన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... జీడిమెట్ల సమీపంలోని సాయిబాబానగర్ నివాసి నక్క శ్రీనివాసరావు (32), దుండిగల్ మండలం బౌరంపేట నివాసి మహమ్మద్ శోయబ్ (26)లు 2014 సంవత్సరం నుండి వాహనాలను చోరీలు చేస్తూ వస్తున్నారు. ప్రధానంగా మోటార్ సైకిళ్లను చోరీ చేసేవారు. వీరు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ ల పరిధిలోని జీడిమెట్ల, సూరారం, పేట్ బషీరాబాద్, నేరేడ్ మెట్, కుషాయిగూడ, షామీర్ పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలను దొంగిలించారు. ఇప్పటి వరకు వీరిపై 15 కేసులు నమోదయ్యాయి. ఇరువురు నిందితులను పాత కేసులలో పలుమార్లు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో అరెస్టయ్యారు. వీరిని అనేకసార్లు జ్యూడిషియల్ కస్టడీకి కూడా తరలించారు. విశ్వసనీయ సమాచారం మేరకు, పలువురు బాధితులు తమ వాహనాలు దొంగిలించబడ్డాయని ఫిర్యాదులు రావడంతో బాలానగర్ సిసిఎస్ పోలీసులు, జీడిమెట్ల పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక టీమ్ లుగా ఏర్పడి నిందితులను అరెస్టు చేశారు. వీరి నుండి రూ. 25 లక్షల విలువైన ఒక హుందాయి వెర్నా కారు, 7ద్విచక్ర వాహనాలు, ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ సిసిఎస్, జీడిమెట్ల పోలీసు బృందాలు బాలానగర్ ఎల్ అండ్ ఓ ఎడిసిపి సత్యనారాయణ మార్గదర్శకత్వంలో బాలానగర్ లైన్ డాటర్ ఏసిపి నరేష్ రెడ్డి పర్యవేక్షణలో జీడిమెట్ల ఎస్ హెచ్ ఓజి మల్లేష్, జీడిమెట్ల డిఐఎస్ కనకయ్య సిసిఎస్ ఇన్ స్పెక్టర్ రాజులు ఈ కేసు ను పర్యవేక్షించారు. ఎస్సైలు పోచయ్య, గిరీష్, డిఎస్ఐ ఎన్. శ్యాంబాబు, హెడ్ కానిస్టేబుల్ ఎలి అజర్, కానిస్టేబుళ్లు అర్జున్, విశాల్, రాజ్ కుమార్ ఇతర అంకితభావంతో కూడిన క్రైమ్ సిబ్బంది చోరీ అయినా వాహనాలను స్వాధీనం చేసుకుని పాత నేరస్తులు ఇద్దరిని అరెస్టు చేశారు. విధి నిర్వహణలో అత్యంత చాకచక్యంగా వ్యవహరించి చోరీ సొత్తును రికవరీ చేసి, చోరీకి పాల్పడే నిందితులను అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు. నిందితులు చోరీ చేసిన వాటిలో హ్యుందాయ్ కారు ఒకటి, అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ ఒకటి, 3 హోండా యాక్టివా స్కూటర్లు, రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ఒకటి, బజాజ్ సల్ఫర్ 150మోటార్ సైకిల్ ఒకటి,యమహాఎఫ్ జెడ్‌మోటార్ సైకిల్ ఒకటి, హోండా షైన్ మోటార్ సైకిల్ ఒకటి. ఈవాహనాలను పోలీసు లు చోరీకిపాల్పడిన నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి దర్యాప్తు చేశారు.

# బహదూర్ పల్లి చౌరస్తాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్, జూన్ 02, (తెలంగాణ దిశ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీలోని బహదూర్ పల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధి తాలూకు శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందన్నారు. తెలంగాణ ప్రజలు పురోగతి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పివైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ జయరామ్, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ అవిజే జేమ్స్,బొంగునూరు కిషోర్ రెడ్డి, సక్కడి రంగయ్య,కృష్ణమూర్తి, పరశురామ్ గౌడ్, వేణు కుమార్, కరోల్ల సదానందం, జక్కుల మల్లేష్ యాదవ్, పోలీస్ జీవెందర్ రెడ్డి, బెంబిడి మల్లరెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, నాగభూషణం, ధర్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి,ఎండి లయక్, గణేష్, పెరికశివ, పండరి, సంతోష్ ముదిరాజ్, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్, బేకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షురాలు స్వాతి, సుజాత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు






**కుత్బుల్లాపూర్, జూన్ 02,(తెలంగాణ దిశ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగులైన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసిఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియగాంధీకి తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. స్వరాష్ట్ర సాధనలో సబ్బండా వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పుష్కరకాలంలో అడుగులువెస్తున్న క్రమంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు.

# సంపాదకీయం

## హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం

ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఇప్పుడు తెలంగాణలో విస్తరించడమే టార్గెట్ గా పెట్టుకుంది. ప్రతి గ్రామంలో శాఖ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఏం చేయబోతున్నారు? ఎలా విస్తరణకు ప్లాన్ చేశారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. 1925 సెప్టెంబర్ 27న నాగ్ పూర్ లో ఏర్పాటైంది. ఈ సెప్టెంబర్ 27 వస్తే వందేళ్లు. అంటే శతాబ్ది ఉత్సవాలు ఓ రేంజ్ లో ఉండేలా ప్లాన్ ప్రిపేర్ చేసింది. అంతే కాదు.. విస్తరణ కూడా ఎవరూ ఊహించని వేగంతో చేయాలనుకుంటోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయబోతోంది. ఇప్పుడు రాబోయే విజయదశమి రోజున చరిత్ర తిరగరాయాలని ఆర్ఎస్ఎస్ అనుకుంటోంది. తమిళనాడు మొదలుకుని కశ్మీర్ దాకా పథసంచలన్, శోభాయాత్రలు, ఘోష్ ఇవన్నీ చేయబోతున్నారు. ఈ ఏడాది దసరా నుంచి 2026 దసరా మధ్యలో శతాబ్ది వేడుకల కోసం సంఘ్ వేసుకున్న ప్లాన్ ఓ రేంజ్‌లో ఉంది. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా మొత్తం 51,570 స్థలాల్లో ఖీూా రోజువారీ శాఖలు 83,129 నడిచేదాకా వెళ్లాయి. నాలుగైదేళ్లుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరిగినట్లు సంఘ్ అంటోంది. గతేడాదితో పోల్చితే 10 వేలకు పైగా కొత్త శాఖలు ప్రారంభమయ్యాయన్నారు తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్. వీటితో పాటు 32,147 వీక్లీ శాఖలు, 12,091 నెలవారీ శాఖలు నడుస్తున్నాయని, మొత్తంగా అన్నీ కలిపి 1,27,367 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో 10 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన శాఖలకు ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటే స్లమ్స్‌లో సేవాబస్తీల పేరిట సంఘ్ విస్తరణ ప్రయత్నం చేసుకుంటున్నారు. అంటే హిందూ సొసైటీలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది తెలంగాణలో విజయదశమి వేడుకల సందర్భంగా 161 ప్రదేశాలలో జరిగిన రూట్ మార్చ్‌లలో 50 వేల మందికి పైగా స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 28 వేల మందికి పైగా స్వయం సేవక్స్ సంఘ యూనిఫామ్‌లో పాల్గొన్నారని తెలంగాణ ఆర్ఎస్ఎస్ శాఖ అంటోంది. ఈ సెప్టెంబర్ వస్తే ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతుంది. మరి ఈ వందేళ్లలో సంఘ్ ఏం చేసింది? నేడు దేశంలో 1 కోటి మందికి పైగా స్వయంసేవకులు ఉన్నారని చెబుతున్న సంఘ్ పెద్దలు ఎలాంటి ఫ్యూచర్ టార్గెట్స్ పెట్టుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న సామాజిక సమస్యలపై సంఘ్ ప్లాన్స్ ఎలా ఉన్నాయి? తమ అనుబంధ సంస్థలకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఆరెస్సెస్ శాఖలు ఉపయోగపడుతున్నాయారాజకీయ పార్టీలతో పోలిస్తే ఆర్ఎస్ఎస్ ప్రణాళిక భిన్నంగా ఉంటుంది. హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం అయినా సామాజిక అంశాలపై స్పందించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం సంఘ్ స్పెషాలిటీ. ఈ విషయంలో మరింత పదును పెట్టడం ద్వారా తెలంగాణ పల్లెల్లో జెండా ఎగరేయాలనేది ఆర్ఎస్ఎస్ తాజా ఆలోచన. కేవలం సంఘ్ భావజాల వ్యాప్తే కాదు.. ఇంకొన్ని లక్ష్యాలు కూడా ఇప్పటికే వారు పెట్టుకున్నారు. సామాజిక అంశాలైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కల పెంపకం, జల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, కులాల మధ్య అంతరాల వల్ల హిందుత్వ భావజాలానికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో ఈ విషయంలో కూడా ఫోకస్ పెంచుతున్నారు. అంతే కాదు.. గ్రామ వికాస కార్యక్రమాల పేరుతో మద్యపానం తగ్గించడం, అక్షరాస్యత పెంపు, మహిళలను గౌరవించడం, వారికి ఆపద వస్తే రక్షణగా నిలబడడం, వలసల నివారణ, సేంద్రియ వ్యవసాయం, గోసంపద వృద్ధి, కుటుంబాల్లో మనస్పర్ధలు తగ్గించేలా, వృద్ధులను ఆదరించేలా, పాశ్చాత్య సంస్కృతిపై ఆకర్షణ తగ్గించేలా చేయడం, సోషల్ మీడియా అనర్థాలపైనా కార్యక్రమాల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 5 అంశాలపై యూత్ కు ట్రైనింగ్ ఇవ్వాలనుకుంటున్నారు. అందులో సామాజిక సామరస్యం, కుటుంబం, పూర్వీకులు కుల దేవత గురించి స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో మాట్లాడటం, భారతీయ సాంప్రదాయ దుస్తులు వేసుకోవడం, సంస్కృతిని కాపాడడం, ప్రజల బాధ్యతల గురించి తెలిపేలా శిక్షణ ఉండబోతోంది. సంఘ్ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఖీూా ఆలోచనలు, భావాలను సమాజం వద్దకు తీసుకెళ్లేలా వచ్చే నవంబర్-డిసెంబర్-జనవరి నెలల్లో దేశంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లడానికి జన సంపర్క అభియాన్ కార్యక్రమం జరగబోతోంది. ఇందులో హిందూ సంస్థలకు భాగస్వామ్యం కల్పించి హిందుత్వాన్ని, ధర్మాన్ని సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామంటున్నారు సంఘ్ పెద్దలు. గతేడాది సర్ సంఘచాలక్ మోహన్ భగవత్.. సంఘ్ కార్యకలాపాల విస్తరణ, ఏకీకరణ కోసం 2 ఏళ్లు కేటాయించే కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ పిలుపుతో 2,453 మంది స్వయంసేవకులు తమ ఇళ్లు వదిలి పూర్తిస్థాయి సంఘ్ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. అటు సంఘ్ కార్యకలాపాల్లో చేరే యువకుల సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఏడాది, లక్షలాది మంది యూత్, ముఖ్యంగా 14-25 ఏళ్ల మధ్య వయసున్న వారే సంఘ్ లో చేరుతున్నారంటున్నారు. ఆర్ఎస్ఎస్ అంటే సామాజిక సేవలో ముందుంటుందన్న అభిప్రాయం ఉంది. వరదలు వచ్చినా, భూకంపాలు వచ్చినా, కొండ చరియలు విరిగిపడ్డా.. సమస్య ఏదైనా విపత్తుల్లో సహాయాలు చేస్తూ స్వయం సేవకులు కనిపిస్తుంటారు. ఇలాంటి సేవా కార్యక్రమాల పట్ల యువతలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. సమాజానికి సేవ అన్నది ఆర్ఎస్ఎస్ కార్యకలా పాల్లో ప్రధాన అంశం. ఇటీవల కుంభమేళలోనూ వచ్చిన వారికి కంటి పరీక్షలు చేయించడం, పర్యవరణ పరిరక్షణ కోసం ఏక్ థైలా ? ఏక్ థాలి ప్రచారం చేసింది సంఘ్. ప్లాస్టిక్ ప్లేట్లు, పాలిథిన్ బ్యాగుల వాడ కం తగ్గించడానికి ప్రయత్నించింది. ఇవే కాదు.. సౌత్ నార్త్ విషయాల పైనా సంఘ్ రియాక్ట్ అయింది. ఇది రాజకీయంగా ప్రేరేపితమైన విషయమన్నది. అలాగే మాతృభాష విషయంలోనూ స్పష్టత ఇచ్చింది. మాతృ భాషను విద్యలోనే కాకుండా మన దైనందిన జీవితంలోని అన్ని అంశాలలో ఉపయోగించాలన్నది ఆర్ఎస్ఎస్ మాట. మాతృ భాషపై ఆర్ఎస్ఎస్ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. బహుళ భాషలు నేర్చుకుంటే ఉపయోగమని, కెరీర్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ అని నేర్చుకుంటే తప్పులేదన్నది. సో సంఘ్ మ్యాటర్ ఖుల్లం ఖుల్లాగా ఉంది.

# పార్టీ కోసం పని చేసిన మహిళా కాంగ్రెస్ నేతలకు పదవులు ఇవ్వాలి

**వాడి వేడిగా మహిళ కాంగ్రెస్ నేతల సమావేశం - పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను ప్రశ్నించిన మహిళ నేతలు..**





**హైదరాబాద్, జూన్ 02,(తెలంగాణ దిశ):** మూడు, నాలుగు దశాబ్దాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న మహిళా కాంగ్రెస్ నేతలు పదవులు ఇవ్వాలని మహిళా కాంగ్రెస్ నేతలు టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు. సోమవారం గాంధీభవన్ లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మహేష్ కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ క్రమశిక్షణ గురించి మాట్లాడేటప్పుడు పార్టీ పటిష్టత కోసం పని చేసిన వారిని ఎలా విస్మరిస్తారని ప్రశ్నించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా అనేక పోరాటాలు చేసి, కేసుల్లో ఇరుక్కున్న మహిళా నేతలను సైతం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీభవన్ లో "మా ఆవేదనను" మీ దృష్టికి తీసుకువద్దామని ప్రయత్నిస్తే గేట్లు, కంచెలు వేసి నిర్బంధిస్తారా..! అని ప్రశ్నించారు. పార్టీ జెండాలు మోయని ఎంతో మందికి పదవులు కట్టబెట్టారని, పార్టీ కోసం పనిచేస్తున్న వారిని పక్కనపెడుతున్నారని మహిళా నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమానికి సునీతారావుకి ఎలాంటి సంబంధం లేదని మహిళానేతలు స్పష్టం చేశారు. ఈ విషయంలో మహిళ నేతలు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు క్షమాపణలు చెప్పారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆమె ఇచ్చిన ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. పని చేసిన తమకు పదవులు ఇప్పించాలని సునీతారావుపై ఒత్తిడి చేశామని మహేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో భాగంగానే తమ ఆవేదనను మీ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేసినట్లు వారు పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం పదవులు ఇవ్వాలని పార్టీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చెబుతుంటే కనీసం పది శాతం అవకాశం కల్పించడం లేదన్నారు. స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ప్రోటోకాల్ ప్రకారం మహిళా కాంగ్రెస్ నేతలకు గౌరవం ఇవ్వడం లేదన్నారు. సమాజంలో సగ భాగమైన మహిళలు పార్టీ, ప్రభుత్వం చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అవుతున్నామన్నారు. పార్టీ పటిష్టత కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలలో భాగంగా తమపై నమోదైన పోలీస్ కేసులను ఎత్తివేయాలని కోరారు.

**నన్ను సస్పెండ్ చేసిన పర్వాలేదు..**
**పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇవ్వాలి - సునీతారావు**

ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన మహిళా నేతలకు పదవులు ఇవ్వాలని, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన పర్వాలేదని అన్నారు. మహిళలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పార్టీ పటిష్టత కోసంకృషి చేశామని గుర్తు చేశారు. ఇందులో భాగంగా చేపట్టిన పలుకార్యక్రమాలలో మహిళా కాంగ్రెస్ నేతలపై అనేక కేసులు నమోదయాయని గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ మహిళా కాంగ్రెస్ నేతలకు కచ్చితంగా పదవులు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

**త్వరలో సీఎంతో మహిళా**
**నేతల భేటీకి కృషి చేస్తా - మహేష్ కుమార్ గౌడ్**

త్వరలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మహిళా కాంగ్రెస్ నేతల భేటీకి కృషి చేస్తానని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మహిళా కాంగ్రెస్ నేతలకు హామీ ఇచ్చారు.

అదే విధంగా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించే కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలని ఆదేశాలు జారీ చేస్తామని ఆయన స్పష్టంచేశారు. డిసిసిలకు ఈ మేరకు లేఖ రాయనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ అనుబంధ విభాగాలైన ఎన్ఎస్ యుఐ, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ తదితర విభాగాల నేతలకు ప్రోటోకాల్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కేసుల ఎత్తివేత విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.



**హైదరాబాద్, జూన్ 02, (తెలంగాణ దిశ):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కాప్రా తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుచరిత, కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, ఆర్ఐ సాయి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావునగర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఏఎస్ రావునగర్, జూన్ 02,(తెలంగాణ దిశ):** బిఆర్ఎస్ పార్టీ డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వార్డు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఏఎస్ రావునగర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఆత్మ బలిదానం, దశాబ్దాల పోరాటం, కెసిఆర్ సారథ్యంలో జరిగిన మలి దశ తెలంగాణ ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్ర కల సాకారం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల బలిదానం, యావత్తు తెలంగాణ ప్రజల ఆకాంక్ష, కెసిఆర్ సారథ్యంలో మలి దశ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమార స్వామి, బేతల బాలరాజు, షేర్ మానెమ్మ, లక్ష్మీనారా యణ, శోభ రాణి, సత్తమ్మ, ఎస్ఏ. రహీమ్, చిన్న యాదవ్, యాకయ్య, మాట్ల గిరి, రాజీ రెడ్డి, కృష్ణ, ఆనంద్, గడ్డం శ్రీను, ప్రమోద్, రమేష్ చారి, తిరుమలయ్య, మొగులయ్య, కరీమ్, సజ్జరామతులసి, వేణు, సింగారం రాజు, మనెమ్మ, వేణు, పంతులు, నర్సింహ, బండే గౌడ, యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ భవన్ (బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం) లో ఆవిర్భావ వేడుకలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు.



## యువ అథ్లెట్ అగసర నందినికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**కాప్రా, జూన్ 02, (తెలంగాణ దిశ):** కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపురి కాలనీకి చెందిన తెలంగాణ యువ అథ్లెట్ అగసర నందిని ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో స్వర్ణం సాధించిన సందర్భంగా సోమవారం రాజ్‌భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణపతకం సాధించడం ద్వారా విశ్వవేదికపై తెలంగాణ ప్రతిష్టను చాటి చెప్పిన నందినిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఇటీవల దక్షిణ కొరియా వేదికగా జరిగిన 26వ ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ అథ్లెట్ అగసర నందిని భారత్ తరపున స్వర్ణపతకం సాధించారు.

# సోనియాగాంధీ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

## కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూన్ 02, (తెలంగాణ దిశ):** సోనియాగాంధీ దయ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన ఘనత సోనియమ్మకు, తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతాయన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి ఎప్పటికీ కృతజ్ఞతగా ఉండాలన్నారు. సోమవారం ఉప్పల్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఉప్పల్ లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలకానగర్ నాచారం డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్, రఫీక్, రాజేష్ ముదిరాజ్, విజయ్ కుమార్, బండారి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్, జూన్ 02, (తెలంగాణ దిశ):** కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అరుల్ కాలనీ చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భా వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. తొలుత జాతీయ జెండాను ఎగరవేశారు. పెద్ది శ్రీనివాస్, అజీజ్, లింగస్వామి పాల్గొన్నారు.

## చక్రిపురంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చర్లపల్లి, జూన్ 02, (తెలంగాణ దిశ):** చక్రిపురం కాలనీ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చక్రిపురం కాలనీలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కట్కూరి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు డిఎం. కొండారెడ్డి, ఎస్. అశోక్, సంయుక్త కార్యదర్శిలు ఎన్. జగన్ మోహన్ రెడ్డి, ఎం. మురళి వెంకటేష్, మాన్సింగ్, వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, జానకిరామ్, జి. పాండు, వినోద్, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# లెక్కలో తేడా వస్తే.. అనర్హత వేటే

**అనంతపురం,తెలంగాణ దిశ:** సాధారణ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యయాలకు సంబంధించిన తుది అకౌంట్స్‌ను సమర్పిం చాలని పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే అన్నారు. కలెక్టరేట్‌లో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో అకౌంట్స్ రీకన్సలేషన్ మీటింగ్‌ను కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలసి నిర్వహించారు. రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయపరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి నితిన్ అగర్వాల్, అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్‌లు హాజరయ్యారు. విలాస్ వి.షిండే మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి నివేదికలను, రిజిస్టర్లను, అకౌంట్స్ పుస్తకాలను డీఈఎంసీకి జూలై 3లోగా అందజేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలను అనుసరించాలన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్, రాందాస్ టి.కాలే మాట్లాడుతూ.. పోటీ చేసిన అభ్యర్థుల ఏవైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాల న్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ..



ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన 30 రోజుల్లోపు అభ్యర్థుల వ్యయాల వివరాలు పూర్తికావాల్సి ఉందన్నారు. రెండు, మూడు రోజుల్లో అభ్యర్థులు వివరాలను డీఈఎంసీకి అందజేయాలన్నారు. జిల్లా నుంచి ఎన్నికల కమిషన్‌కు జులై 11లోపు పంపాల్సి ఉందన్నారు. పరిమితికి మించి ఖర్చు చేసినా, లెక్కలను సరైన సమయంలో చూపకపోయినా అభ్యర్థులపై అనర్హత వేటు పడుతుందన్నారు. పోటీ చేసిన అభ్యర్థులు నామి నేషన్ తేదీ నుంచి ఎన్నికల ఫలితాల తేదీ వరకు ఖర్చు చేసిన వివరా లను, షెడ్యూల్ 1 నుంచి 11 వరకు అన్ని వివరాలు, బిల్లులు, ఓచర్లు, అఫిడవిట్స్, బ్యాంకు పుస్తకాలు, ఏబీసీ రిజిస్టర్లు సరి చూసుకోవాలన్నారు. వీటన్నింటినీ అభ్యర్థి సంతకంతో జులై 3లోగా అందజేయాలన్నారు.

# ఎండీయూలతోనే సరకుల పంపిణీ



**అనంతపురం,తెలంగాణ దిశ:** ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలే చౌకధరల దుకాణాలకు డీలర్లుగా కొనసాగడం ఆనవాయితీ. తాజాగా తెదేపా అధికారంలోకి వచ్చింది. ఇప్పటికే వైకాపా డీలర్లను తొలగించి, అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇవ్వాలని కోరుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం సరకులు పంపిణీకి ఎండీయూ వాహనాలను తీసుకొచ్చింది. వాటి ద్వారా కార్డుదారులకు సరకులు పంపిణీ కొనసాగుతోంది. పాత డీలర్లను పూర్తిగా తొలగించి, ఎండీయూ ఆపరేటర్లకు ప్రత్యామ్నాయం చూపించాలనే ఆలోచనలో తెదేపా ప్రభుత్వం ఉంది. ఈ ప్రక్రియంతా పూర్తి కావాలంటే మరో నెల సమయం పడుతుంది. అయితే ఈ నెల సరకులను ఎండీయూ వాహనాల ద్వారానే కార్డుదారులకు పంపిణీ చేయాలని పౌరసరఫరాల శాఖ రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి జిల్లాకు ఆదేశాలు అందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 767 వాహనాలు ఉన్నాయి. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు సరకులు వాహనాల ద్వారా పంచుతున్నారు. వారికి నెలానెలా ఒక్కో వాహనానికి రూ.21 వేలు ప్రభుత్వమే చెల్లించేది. అందులో ఒక్కో వాహనానికి నెలకు రూ.3 వేలు చొప్పున బ్యాంకులకు కంతులను (ఈఎంఐ) ప్రభుత్వమే చెల్లించి, మిగిలిన రూ.18 వేలను ఎండీయూ ఆపరేటర్లకు వేతనం రూపంలో చెల్లిస్తూ వచ్చింది. వాహనాలకు రెండేళ్ల గడువు ఉంది. వాటిని వ్యవసాయశాఖలో రైతు సేవా కేంద్రాలకు గానీ, వైద్యశాఖలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఉపయోగించే యోచన ఉంది. దీనిపై నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు వెలువరించాల్సి ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3,012 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. మొత్తం 12,08,293 కార్డులు ఉన్నాయి. వీరికి నెలానెలా 30 వేల మెట్రిక్ టన్నుల సరకులు పంపిణీ చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఎండీయూ వాహనాలు వచ్చినా అంతా డీలర్ల కనుసన్నల్లో పంపిణీ కొనసాగింది. తూకాల్లో డీలర్లు దోచేశారు. తాజాగా ప్రభుత్వం మారింది. తెదేపా నాయకులు, కార్యకర్తలు మాకే పంపిణీ బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు. చాలాచోట్ల మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ బాధ్యతలు అప్పగించారు. మరికొన్ని చోట్ల వైకాపా నాయకులు పాత డీలర్లకే సరకులు సరఫరా చేశారు. కొన్నిచోట్ల మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎండీయూ వాహనాలతో సరకులు పంపిణీ చేయనున్నారు.

# ఎగవేత పద్దుగా సంతల ఆదాయం

**కొత్తచెరువు,తెలంగాణ దిశ:**కొత్తచెరువు మేజరు పంచాయతీకి జమ కావాల్సిన వేలం ఆదాయం కొండలా పేరుకుపోయి ఎగవేత పద్దుగా మారుతుందనడానికి నిదర్శనగా నిలుస్తోంది. మెరుగైన రవాణా సౌకర్యాలు కలిగిన నాలుగురోడ్ల కూడలి కావడంతో వారపు, దిన సంతలు, బస్టాండు మార్కెట్లలో సుంకం వసూలుకు ఏటా పోటీ తీవ్రంగా ఉంటుంది. పంచాయతీ పరిధిలోని సంతలకు బహిరంగ వేలం నిర్వహించడం సాధారణం. సర్పంచి, అధికారుల సమక్షంలో జరిగిన వేలాలు డిపాజిట్లు, హెచ్చుపాట రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. అయితే వేలంలో పాల్గొనడానికి గుత్తేదారులు చెల్లిస్తున్న డిపాజిట్లు మాత్రమే ఖాతాకు చేరుతున్నాయి. వేలం తరువాత రెండు రోజుల్లో మిగిలిన మొత్తాలు చెల్లించాలని, లేదంటే మళ్లీ వేలం నిర్వహిస్తామని నోటీసుల్లో పేర్కొంటున్నా పాలకుల స్వార్థం కారణంగా అమలుకు నోచుకోవడం లేదు. ఇది గుత్తేదారులకు వరంగా మారింది. కార్యదర్శులు నామమాత్రంగా ఒకటి రెండుసార్లు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. ఏడాది గడువు ముగియడంతో గుత్తేదారులు ఇదే అవకాశమని ఎగవేతకు పాల్పడుతుండటంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది. 2021-22లో వారపు సంతకు రూ.2,06,000 బకాయి పడినా అదే గుత్తేదారు 2022-23 బస్టాండు వేలంలో పాల్గొని మళ్లీ రూ.5,07,000 బకాయి పడటం కార్యదర్శి లోపాయికారి ఒప్పందానికి నిదర్శనం. మూడేళ్లుగా ఇదే తంతు కొనసాగుతున్నా కనీసం పర్యవేక్షించి చర్యలు చేపట్టకపోవడం అధికారుల్లో చిత్తశుద్ధి లోపించిందనడానికి నిదర్శనగా నిలుస్తోంది. 2021-22లో వారపు సంత బకాయి రూ.2,06,000,



దిన సంత రూ.21,000, బస్టాండు రూ.61,000, 2022-23లో వారపు సంత బకాయి రూ.2,76,000, బస్టాండు రూ.5,07,000, 2023-24లో వారపుసంత రూ.8,35,000, దిన సంత రూ.4,78,000, బస్టాండు రూ.6,71,000 బకాయిపడ్డారు. మూడేళ్లలో మూడు మార్కెట్ల నుంచి వేలంలో రూ.51.83 లక్షల ఆదాయం లభించింది. డిపాజిటు రూపంలో రూ.21.28 లక్షలు పంచాయతీ ఖాతా వేలం రోజే జమచేయగా రూ.30.55 లక్షలు నేటికీ వసూలు కాకపోవడం కార్యదర్శి నిర్లక్ష్యానికి నిదర్శనగా నిలుస్తోంది. 2023-24లో వారపు సంతకు రూ.6 లక్షలు డిపాజిట్ చెల్లించి వేలంలో రూ.14.35 లక్షలకు పాడుకున్నారు. అలాగే దిన సంతకు రూ.3 లక్షలు చెల్లించి రూ.4.78 లక్షలు, బస్టాండుకు రూ.3 లక్షలు చెల్లించి రూ.6.71 లక్షలకు వేలం పాడారు. అయితే దిన సంత, బస్టాండ్ డిపాజిటు మొత్తాలను కార్యదర్శి స్వాహా చేయడంతో వారపు సంత డిపాజిటు మాత్రమే పంచాయతీ ఖాతాకు జమ చేశారు.

## రద్దుకు తక్షణ నిర్ణయం..

# పునరుద్ధరణలో జాప్యం

**అనంతపురం,తెలంగాణ దిశ:** ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఏ మాత్రం చర్యలు లేవు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రైళ్లను రద్దు చేసిన విషయం విధితమే. తర్వాత దశల వారీగా రైళ్లను పట్టాలెక్కించారు. తొలుత రాజధాని రైళ్లు తర్వాత ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ఆ తర్వాత ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించారు. ప్యాసింజర్ రైళ్లను మొన్నటి దాకా ప్రత్యేక ప్యాసింజర్లుగా నడపటంతో ఛార్జీలు ఎక్స్‌ప్రెస్ తరహాలో వసూలు చేశారు. వాటిని కూడా ఇటీవల సాధారణ ఛార్జీలుగా మార్పు చేశారు. ప్రయాణికులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఒకటి, రెండు రైళ్లు ఇప్పటికీ నడవక అనంత రైలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరు దండు-విజయవాడ ప్యాసింజర్ (53506/07) రైలు ఇప్పటికీ పునరుద్ధరించలేదు. కరోనా తర్వాత ప్యాసింజర్ రైలు మాత్రం నడవటం లేదు. తొలుత రైల్వే అధికారులు డబ్లింగ్ పనుల తర్వాత నడుపుతామన్నారు. ఆ తర్వాత ఆ రైలును మరచిపోయారు. ఈ రైలు ఉదయం 8 గంటలకు బెంగళూరులో బయలుదేరితే అనంతపురం, గుత్తి, గుంతకల్లు, డోన్, నంద్యాల మీదుగా విజయవాడకు ఉదయం 6 గంటలకు చేరుకునేది. అనంతపురం నుంచి విజయవాడకు వెళ్లే ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ రైలులోనే వారాంతాల్లో వెళ్లే వారు. ఎక్కువ ప్రయాణ సమయం ఉన్నప్పటికీ తక్కువ ధరతో విజయవాడకు తీసుకెళ్లే రైలు కావడం, జిల్లాలో పగటి వేళలో నడుస్తూ ప్రతి చిన్న రైల్వే స్టేషన్‌లోనూ ఆగుతూ వెళ్తుండటంతో గ్రామీణ ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు సాయంత్రం 7 గంటలకు విజయవాడలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.35 గంటలకు అనంతపురానికి చేరుకొని బెంగళూరు వెళ్లేది. దీంతో పగటి వేళలో బెంగళూరు వైపు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉండేది. ఈ సమయంలో ఇతర రైళ్లు లేకపోవడంతో విజయవాడ



ప్యాసింజర్‌కు డిమాండు కొనసాగుతూ వచ్చింది. అనంతపురం మీదుగా వారానికి ఒక రోజు మైసూర్- శిర్డి రైలు(16217/18) నడిచేది. ఈ రైలు మైసూర్ నుంచి శిర్డీకి వెళ్లి బుధవారం రాత్రి శిర్డీ నుంచి మైసూర్‌కు వెళుతుంది. జిల్లాకు చెందిన బాబా భక్తులు ఈ రైలులో శిర్డీ వెళ్లడానికి వీలుగా ఉండేది. కరోనా తర్వాత ఈ రైలును తుముకూరు, బళ్లారి మీదుగా శిర్డీకి వెళ్లేలా దారి మార్పు చేశారు. అప్పట్లో పార్లమెంటు సభ్యులు ఈ రైలు పట్టాలెక్కలేదని అడిగితే బెంగళూరు- గుత్తి డబ్లింగ్ జరుగుతుండటంతో మార్పు చేశామని చెప్పారు. కానీ డబ్లింగ్ పనులు పూర్తి అవుతున్నాయి. అన్ని రైళ్లు అనంతపురం మీదుగా నడుస్తున్నా ఈ రైలు నడపడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ రైలును తుమకూరు, బళ్లారి మీదుగానే శాశ్వతంగా నడుపుతామని ఇప్పటికే రైల్వే అధికారులు పరోక్షంగా చెబుతున్నారు. ప్రస్తుతం హిందూపురం, అనంతపురానికి చెందిన భక్తులు శిర్డీ వెళ్లడానికి కేవలం బెంగళూరు సిటీ- న్యూఢిల్లీ (12628-27) రైలు మాత్రమే ఉంది. ఈ రైలు కోపర్‌గావ్ దాకా వెళుతుంది. ఈ రైలులో సీట్లు దొరకాలంటే 4 నెలలు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలి.

## గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో

# అవతరణ దినోత్సవ వేడుకలు



**కాప్రా, జూన్ 02, (తెలంగాణ దిశ) :** కాప్రా డివిజన్ గాంధీనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రామ్ రెడ్డి ముందుగా జాతీయ పతాకావిష్కరణ గావించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అవతరణ ఆవశ్యకతను, రాష్ట్ర సాధన చరిత్రను ఉద్భోదించారు. అనంతరం గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు ఎన్. మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలిదశ-మలిదశ ఉద్యమ నేపథ్యం, పోరాటం స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు జి. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్, బాలరాజు, దయానంద్, శ్రీవల్లి, యూత్ అసోసియేషన్ల ప్రతినిధులు జి. సత్యనారాయణ, ఎన్ కుమార్, జి. సత్తయ్య, ఎం. బిక్షపతి, ఎన్. దశరథ్, బి రాకేష్, జి మణెమ్మ, జి. మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 02, (తెలంగాణ దిశ):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ లోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ ఎందరోఅమరవీరుల త్యాగాల ఫలితం,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆలోచన విధానం, రాష్ట్ర సాధన సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. అడుగడుగునా వివక్షతకు గురై, ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ నీళ్లు, నిధులు, నియామకాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతోతెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అపర భగీరథులు కేసీఆర్అని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, సలహాదారులు బల్వంత్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు లింగం గౌడ్, నాగేష్ కుర్మ, నరహరి గౌడ్, జాయింట్ సెక్రటరీ ఆకుల సందీప్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిక్షపతి గౌడ్,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గయూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జగద్గిరి గుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

## సీఎం రేవంత్ రెడ్డి సూచనతో జీహెచ్ఎంసీ కమిషనర్ ను కోరిన పరమేశ్వర్ రెడ్డి

**కాప్రా,జూన్ 02,(తెలంగాణ దిశ) :** కాప్రా సర్కిల్‌లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులను చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కు సోమవారం సమర్పించిన వినతిపత్రంలో కోరారు. కాప్రా సర్కిల్ లోని కాలనీలలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, అవసరమైన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పరమేశ్వర్ రెడ్డి ఆయనను కలిసి కాప్రా సర్కిల్‌లో చేపట్టాల్సిన పనుల గురించి వివరించారు. అనేక ప్రాంతాల్లో రహదారులు చాలా కాలం క్రితం నిర్మించారని, ప్రస్తుతం అవన్నీ ఇప్పుడు పూర్తిగా పాడైపోయాయని వివరించారు. ఇందులో భాగంగా ఎల్లారెడ్డిగూడ శ్మశాన వాటికలో కూడా అభివృద్ధి సదుపాయాలను కల్పించాలని కోరారు.

ఈసీ నగర్, బియన్ రెడ్డి నగర్, మీనాక్షి నగర్, ఆఫీసర్స్, నాగార్జున నగర్ కాలనీ, చిన్న చర్లపల్లి, పెద్ద చర్లపల్లి, లక్ష్మి నగర్ లలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టాల్సి ఉందన్నారు. అదే విధంగా నాచారం కార్తికేయ నగర్ పాడైన బీటీ రోడ్డు స్థానంలో సిసి రోడ్డు,శుభం క్లాసిక్అపార్ట్ మెంట్ సమీపంలో రోడ్లు నిర్మించాలని కోరారు. అదేవిధంగా డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ లోని శ్రీరామ నగర్, అణుపురం, కాప్రా డివిజన్ కృష్ణ నగర్ లో అంతర్గత సీసీ సిసి రోడ్లు నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ అభివృద్ధి పనులకు వెంటనే అనుమతి మంజూరు చేయాలని కోరారు.




## విజయ హైస్కూల్ లో ఘనంగా

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కాప్రా, జూన్ 02, (తెలంగాణ దిశ) :** విజయ హైస్కూల్ లో ఘనంగా 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాప్రా విజయ హైస్కూల్‌లో ఆర్భాటంగా జరుపుకున్నారు. పాఠశాల చైర్మన్ కొప్పునూరి బసప్ప మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు రాష్ట్ర గీతాన్ని ఆలాపన చేశారు. అనంతరం చైర్మన్ బసప్ప మాట్లాడుతూ విద్యార్థులు,

ఉపాధ్యాయులు ఇంకా అనేక వృత్తి,ఉద్యోగుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు విజయలక్ష్మి, కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్, డైరెక్టర్ వీణ, సొసైటీ సభ్యులు ఎం. ధీరేశ్వరరావు, బి. రాజశేఖర్ ప్రభు, సొసైటీ ట్రెజరర్ కె. ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ దేవినేని వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి, ఉపాధ్యాయులుహాపాల్గొన్నారు.



# చేయూత నిలిపివేత..

**బీఆర్ఎస్ తీసుకొచ్చిన పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం!**

**ఆర్థిక ఇబ్బందుల్లో చేనేత కార్మికులు**



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** చేనేత కార్మికుల ఆర్థిక స్వావలంబన కోసం గత ముఖ్యమం త్రి కేసీఆర్ ఎంతో పరితపించారు.

వారి కోసం 'చేనేతకు చే యూత' పేరుతో అద్భుతమైన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపారు. కానీ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని నీరుగార్చింది. స్కీమ్‌ను నిలిపివేసి నేతన్నల కడుపుకొట్టింది. వారిని ఆర్థిక సమస్యల ఊబిలో పడేసింది. ఫలితంగా మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.

**గడువు ముగిసినా తిరిగి ప్రారంభించలే..:** గత 36 నెలలుగా దిగ్విజయంగా కొనసాగిన చేయూత పథకం గడువు ముగిసినా.. ఇంత వరకు ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ప్రా రంభించలేదు. అదేమని అడిగిన నేత కార్మిక సంఘాల నాయకులకు చేదు అనుభవమే మిగిలింది. తప్పని పరిస్థితుల్లో నిరసన కార్యక్రమా లకు దిగిన నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కత్తి కడుతోంది. కనీసం ఈ పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారన్న డిమాండ్‌కు ప్రభుత్వంలో చలనం కూడా లేకుండా పోయిందనే అభిప్రాయాలను నేత కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. చేయూత పథకాన్ని కొనసాగించాలని, తమ బతుకులను బాగుచేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలిసినా.. ఫలితం లేదని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు కూరపాటి రమేశ్ ఆవేదన వ్యక్తంచేశారు.

**అర్ధాంతరంగా నిలిపివేత..:** వాస్తవానికి 'చేనేత చేయూత' పథకం అద్భుతమైంది. ఓనేత కార్మికుడు ప్రతి నెలా బ్యాంకులో రూ.1000 జమ చేస్తే.. దానికి ప్రభుత్వం రూ.2000 కలిపి మొత్తాన్ని తిరిగి నేత కార్మికుడి ఖాతాలో జమ చేయడం ఈ పథకం ఉద్దేశం. ఈ పథకంతో ఆర్థికంగా చితికపోయిన నేతన్నలకు ఆర్థిక పరిపుష్టి లభించింది. వారి ఆనందం ఎంతోకాలం నిలువలేదు. కాంగ్రెస్ అధికారంలోకివచ్చి వారి బతుకులను ఆగం చేసింది. చేయూత పథకాన్ని అర్ధాంతరంగా నిలిపి వేసింది. దీంతో నేత కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పథకం కింద నేత కార్మికులు గత 36 నెలలపాటు రూ.1000 చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మంది నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.80 కోట్లను కేటాయించి తిరిగిరెన్యువల్ చేయాల్సిఉండగా, ప్రభుత్వం ఇప్పటి వరకు వాటి ఊసే ఎత్తకపోవడం గమనార్హం.

# టీడీపీ కేడర్ లో నిస్తేజం!



**నెల్లూరు,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటు న్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలు గుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొం టుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిటి బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ విన పడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా

టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేం టని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపె ట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధినాయకత్వాన్నికలవరానికి గురి చేస్తున్నాయి.

గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అంటున్నారు.. మరొక వైపు క్యాడర్ నుంచి బలమైన ఫీడ్ బ్యాక్ వచ్చే అవకాశముందని భావిస్తున్నప్పటికీ తమ సొంత సోషల్ మీడియా ప్రత్యర్థి పాత్ర పోషించడం కొంత ఇబ్బందికరంగా మారింది

# కేసులతో విలవిలలాడుతున్న లీడర్స్

**కాకినాడ,తెలంగాణ దిశ:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పుడు మాట్లాడేందుకు ఎవరు బయటకు వస్తున్నారు అని చూస్తే.. కళ్ల ముందు ఒక్క అంబటి రాంబాబు మాత్రమే కనిపిస్తున్నారు. అప్పడప్పుడూ రోజా వస్తున్నారు. మహిళల్ని అరెస్టు చేయవద్దని చంద్రబాబు స్పష్టం చేశారన్న విషయం బయటకు వచ్చిన తర్వాత ఆమె ఎక్కువగా మీడియా ముందుకు వస్తున్నారు. అయితే మిగతా అగ్రనేతలు ఎవరూ ప్రభుత్వంపై పోరాటానికి ముందుకు రావడం లేదు. చివరికి విజయసాయిరెడ్డి వంటి నేతలు రాజకీయ సన్యాసం ప్రకటించేస్తు న్నారు. దీనంతటికి కారణం హైకమాండ్ అండగా ఉంటామన్న భరోసా ఇవ్వకపోవడమేనని ఆ పార్టీ నేతల్లో చర్చ జరుగుతోంది. పేర్ని నాని గతంలో తరచుగా మీడియా ముందుకు వచ్చేవారు. ఇప్పుడు ఆయన కూడా కనిపించడం లేదు. ఆయనపై బియ్యం మాయం కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో కిందా మీదా పడి ఆయన కుటుంబం అరెస్టు కాకుండా రక్షించుకునేందుకు ఎవరికీ కనిపించకుండా తిరిగారు. ఎలాగోలా అరెస్టు నుంచి రక్షణ పొందినా ఆయన మీడియా ముందుకు రావడం లేదు. నియోజకవర్గంలో పెద్దగా తిరగడం లేదు. ఒక్క పెద్దిరెడ్డి కాదు శ్రీకాకుళంలో ధర్మాన దగ్గర నుంచి కడపలో శ్రీకాంత్ రెడ్డి వరకూ అందరూ వీలైనంత వరకూ మౌనం పాటిస్తున్నారు. దీంతో వైసీపీ పూర్తి స్తబ్దతగా మారిపోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనంతటికి కారణం అధికారం పోవడం వల్ల వచ్చి పడిన ఒత్తిళ్లే. అధికారంలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కార్యకలాపాల వల్ల ఇప్పుడు వారు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. పార్టీ ముఖ్యనేతలు కేసుల పాలైనా పార్టీ నుంచి సహకారం అందకపోవడం చాలా మంది సీనియర్ నేతల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోందని చెబుతున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ .. అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఆయన ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. మొదట్లో ఆయనకు మద్దతుగా వైసీపీ నుంచి కాస్త సహకారం లభించినప్పటికీ తర్వాత వారు కూడా పట్టించుకోలేదు. చివరికి నందిగం సురేష్ భార్య పోరాడి .. ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారని చెబుతున్నారు. బెయిల్ పై నందిగం సురేష్ బయటకు వచ్చే సమయంలో గుంటూరు జిల్లాకు చెందిన ఒక్క వైసీపీ నేత కూడా ఆయనకు స్వాగతం చెప్పేందుకు రాలేదు. దీంతో ఆయన హతాశుడయ్యారు. రాజకీయ పరమైన కేసు అని ప్రజల్లోకి వెళ్లాలంటే పార్టీ సపోర్టు ఉండాలని లీడర్లు కోరుకుంటారు. కానీ పార్టీ సపోర్టు లేకపోవడంతో వారు వీలైనంత వరకూ సైలెంట్ గా ఉండాలని అనుకుంటున్నారు. లీడర్లతో పాటు క్యాడర్ కూడా సమస్యల్లో ఉంది. పార్టీ అధికారం పోయిన వెంటనే చాలా మంది సోషల్ మీడియా కార్యకర్తలు అకౌంట్లను డీయాక్టివేట్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లారు.

# ఇక అంతా ఆయనేనా?

**ఒంగోలు,తెలంగాణ దిశ:** వైసీపీలో నెంబరు టూ అనుకునే వారంతా వరసగా వెళ్లిపోతున్నారు. జగన్ పార్టీని వీడి సీనియర్ నేతలు వెళ్లిపోతుండటంతో ఇక నెంబరు 2 స్థానం ఎవరిదన్న దానపై ఆసక్తికరమైన చర్చ మొదలయింది. మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబరు టూ గా వ్యవహరించారు. ఆయనను కొద్దికాలం క్రితం జగన్ ఉత్తరాంధ్రకు ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. అయితే ఆయన రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇప్పుడు జగన్ ఎవరి మీద ఎక్కువ ఆధారపడతారన్న దానిపై చర్చ జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన ప్రభుత్వ సలహాదారుగానే పనిచేశారు.. జగన్ చెప్పిన పనిని చేయడమే సజ్జల రామకృష్ణారెడ్డి చేసేవారు. జగన్ ఆదేశాలను అమలు చేసేంత వరకే సజ్జల పని. అంతకు మించి జగన్ వద్ద ఫ్రీగా మాట్లాడేందుకు కూడా ఆయనకు అవకాశం లేదన్నది అందరికీ తెలిసిందే. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆయనపై వరసగా కేసులు కూడా నమోదయ్యాయి. సకల శాఖ మంత్రిగా ఆయన నాడు పేరు పొందడంతో ప్రస్తుత అధికార పార్టీకి లక్ష్యంగా మారడంతో ఆయన కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. రేపు ఎన్నికల సమయం వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం వైసీపీని వదిలి జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. జగన్ కు దగ్గర బంధువు కావడంతో ఆయనకు కొంత ఫ్రీ హ్యాండ్ ఉండేది. ప్రకాశం జిల్లాలో ఆయన చెప్పిన వారికే 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాల్లో జగన్ టిక్కెట్ ఇచ్చారంటారు. ఆయన సిఫార్సుకు అంత వాల్యూ జగన్ ఇచ్చేవారు. అదే సమయంలో జగన్ కు బాబాయి అయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలో చేయి పెట్టడానికి వీలయ్యేది కాదు. ఎందుంకటే బాలినేని, వైవీ సుబ్బారెడ్డికి మధ్య పొసగేది కాదు. అందుకే జగన్ వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆధ్మాత్మిక కార్యక్రమాలకే పరిమతం చేశారంటారు. ఇక ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో లేరు. బాలినిని జనసేనలో ఉన్నారు. ఇక అంతా వైవీ సుబ్బారెడ్డిదే అన్న టాక్ నడుస్తుంది. జగన్ వద్ద స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పేందుకు వైవీ సుబ్బారెడ్డికి మాత్రమే అవకాశం ఉండటంతో ఆయనకు ఇక పార్టీలో ప్రయారిటీ పెరుగుతుందంటున్నార. పైగా జగన్ ఆయనకు రాజ్యసభ పదవి కూడా ఇవ్వడంతో ఢిల్లీలో కూడా లాబీయింగ్ చేయడానికి కీలకంగా మారనున్నారు. అందుకే ఇప్పుడు వైసీపీలో వైవీ హవా నడుస్తుందన్న వాదన బలంగా పార్టీ వర్గాల్లో వినిపిస్తుంది. వైవీ సుబ్బారెడ్డి అన్నింటా జగన్ కు అండగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ లభిస్తుందని భావించి ఎక్కువ మంది నేతలు ఆయన చుట్టూ చేరుతున్నారట.

# ఎన్నాళ్లీ డోలీమోతలు?



,తెలంగాణ దిశ:

ఒక దేశం అభివృద్ధి చెందటం అంటే ఏమిటి? విద్య, వైద్యం, నివాసం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు అందరికీ అందుబాట్లో ఉండడం. వీటి లేమి కారణంగా ఏ ఒక్కరూ జీవనానికి ఇబ్బంది పడకుండా బతకడం. కానీ, ఆచరణలో మన అభివృద్ధి అత్యంత అసమంగా ఉంది. కనీస సదుపాయాలు కనీసంగా కూడా అందుబాట్లో లేక మన రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో, మారుమూల మైదాన గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల కోసం జనం అల్లాడిపోతున్న దీనస్థితి దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. డోలీల్లో కూర్చోబెట్టుకొని గర్భిణీలను, బాలింతలను మోసుకొస్తున్న హృదయవిదారక దృశ్యాలు తరచూ చోటు చేసుకోవడం%ొ% డెబ్బరు ఐదేళ్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అన్ని గిరిజన గ్రామాలకు రహదారులు వేస్తామని, డోలీ మోతల అవసరం లేకుండా చేస్తామని మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ ఇంకా మాట దశలోనే ఉంది. ఈలోగానే ఉత్తరాంధ్రలో ఆరేడు డోలీమోతల సంఘటనలు వెలుగు చూశాయి. అల్లూరి జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలం గూనలంక గ్రామానికి చెందిన గర్భిణీ పురిటినొప్పులు పడుతున్న సమయంలో కుటుంబ సభ్యులు ఆమెని ఎనిమిది కిలోమీటర్ల దూరం డోలీలో మోసుకు రావాల్సి వచ్చింది. కొండదారిని దాటి, రోడ్డుకు వచ్చాక అక్కడి నుంచి అంబులెన్సులో చింతపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్చటం, అక్కడ సహజ ప్రసవం జరిగి, తల్లీబిడ్డలు క్షేమంగా ఉండడం కొంత ఉపశమనం. ఏ సామాజిక, ఆర్థిక తరగతికి చెందిన తల్లికయినా బిడ్డకు జన్మనివ్వడం అనే ప్రక్రియ ప్రాణాంతకంగా మారకూడదు. ఎప్పుడేం జరుగుతుందోన న్న నరకయాతనకు గురి కాకూడదు. కానీ, కొండ ప్రాంతపు గిరిజన తల్లులకు ప్రసవవేదన ప్రాణం పోయేంత దారుణంగా మారిపోతోంది. వైద్యసేవలు అందుబాట్లో లేక, సహజ ప్రసవం జరగక, అత్యవసర స్థితి ముంచుకొచ్చిన సమయంలో మండల కేంద్రాల్లోని ప్రభుత్వాసు పత్రులకు తోడ్కొని పోవటమే పెద్ద గండంగా పరిణమిస్తోంది. నొప్పులు పడుతున్న గర్భిణీకి ఆ పరిస్థితే మహా నరకయాతన. అలాంటి స్థితిలో డోలీలో వేసుకొని, ఎగుడు దిగుడు దారుల్లో, రాళ్లూ రప్పల తోవల్లో, ఎండో వానో చలో వెంటాడే సమయాల్లో తరలించటం ఎంత దుర్భరం! ఎంత దయనీయ దుఃఖభరిత సందర్భం! ఈ దృశ్యాన్ని, దుఃఖాన్ని ఊహించుకుంటేనే మనసు విచలితమైపోతోంది. గిరిజన తల్లులు దశాబ్దాలు తరబడి ఈ బాధనీ, భయాన్ని అనుభవిస్తున్నారు. అనేక వందల సార్లు ఈ అసహాయ స్థితి, ఆర్తనాదమూ పాలకుల దృష్టికి వచ్చినా, చెవికి సోకినా పరిస్థితిని మార్చటానికి చేసింది దాదాపు శూన్యం. దేశంలో ఇప్పటికీ ఏటా 24 వేల మంది తల్లులు ప్రసవ సమయంలో ప్రాణాలు కోల్పోతుండగా, అందులో అత్యధికులు కొండిపాంత నివాసితులే! రెక్కాడితేనే కానీ డొక్కాడని పేద తల్లులే! ప్రతి వెయ్యి మంది నవజాత శిశుమరణాల్లో దేశం సగటు 26 అయితే, 25 మరణాలతో మన రాష్ట్రం 23వ స్థానంలో ఉంది. ఈ పరిస్థితిని చక్కదిద్దుకోవటానికి పాలకులు చాలా చర్యలు చేపట్టాల్సి ఉంది. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు మెరుగుపర్చాలంటే– మైదాన ప్రాంతాల వలె జనాభా సంఖ్యనో, జనసాంద్రతనో పరిగణనలోకి తీసుకోకూడదు. నివాస ప్రాంతాల భౌగోళిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక వసతులు కల్పించాలి. సురక్షిత నీరు లేక, పోషకాహారం అందక అతిసార, విషజ్వరాలు వంటి సాధారణ జబ్బులకు గురై ఏటా వందలాది మరణాలు గిరిజన ప్రాంతాల్లో సంభవిస్తున్నాయన్న వాస్తవాన్ని గుర్తెరగాలి. అప్పటికప్పుడు గంభీరమైన ప్రకటనలు చేసి, ఆ తరువాత మరచిపోయే ధోరణికి పాలకులు స్వస్తి చెప్పాలి. మన్యంలో డోలీమోతలు లేని విధంగా అన్ని చర్యలూ తీసుకుంటామని రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీ స్వర్ణాంధ్రను సాధిస్తామని చంద్రబాబు 2047 విజన్ పత్రంలో స్వప్నావిష్కరణ చేశారు. ఆ కల సంగతి తరువాత. ముందు తగినన్ని నిధులు కేటాయించి, డోలీ మోతల్లేని, అకాల మరణాలు లేని స్థితిని సాధించాలి. నెలకొకసారి ఏజెన్సీలో బస చేసి, సమస్యలను పరిష్కరిస్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ దిశగా చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. కేంద్రంలోని బిజెపి రకరకాల పేర్లతో గిరిజన ప్రాంతాల్లో మతోన్మాదం చొప్పించే ప్రణాళిక మీద ఎక్కువ శ్రద్ధ చూపుతుంది తప్ప– గిరిజనుల విద్య, వైద్యారోగ్యాల గురించి, కనీస సదుపాయాల కల్పన గురించీ పట్టించుకోవటం లేదు.

## పదవుల భర్తీలో
# ఆలస్యంతో నైరాశ్యం

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** పదేళ్లుపోరాడం. పొద్దున లేస్తే రోడ్డు మీదే ఉన్నాం. ఇప్పుడు పార్టీ పవర్‌లోకి వచ్చింది న్యాయం జరుగుతుందని అనుకున్నాం. ఏడాది అవుతుంది. ఇప్పటివరకు ఓ గుర్తింపు లేదు. పదవి లేదు. అంటూ గునుక్కుంటున్నారట కాంగ్రెస్ నేతలు. ఇంకో నెల అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ జరగలేదు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవులను కూడా మొత్తం భర్తీ చేయలేదు. ఇలా పదవుల భర్తీలో ఆలస్యం అవుతుండటంతో నేతల్లో నైరాశ్యం కనిపిస్తోందట. పార్టీ కోసం ఎంత మొత్తుకుని ఏం లాభం అంటూ నింటూర్పుతో ఉన్నారు కొందరు నేతలు.రోజులు గడుస్తున్నా పదవుల భర్తీకి సర్కారు పెద్దలు పచ్చజెండా ఊపకపోవడంతో లీడర్లు ఢీలా పడుతున్నారు. పూర్తిస్థాయి క్యాబినెట్ విస్తరణపై చాలాసార్లు కసరత్తు చేసినా..ముందడుగు పడటం లేదు. సీఎంతో సహా 11మంది మంత్రులతోనే ఇప్పుడు ప్రభుత్వం నడుస్తోంది. మిగతా ఆరు బెర్తుల కోసం తక్కువలో తక్కువ 20మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అందుకోసం సీఎం రేవంత్‌తో పాటు ఢిల్లీ స్థాయిలో కూడా పైరవీలు చేస్తున్నారట. అయితే అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వకపోవడంతో మంత్రివర్గ విస్తరణ జరగడం లేదు. నేతల అమాత్య ఆశలు నెరవేరడం లేదు. క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు బెర్తులను భర్తీ చేయడానికి చాలా సమస్యలు ఉన్నాయంటున్నారు. ఉమ్మడి జిల్లాల వారిగా ప్రాతినిధ్యంతో పాటు సామాజిక సమీకరణాలను కూడా బేరీజు వేసుకుంటున్నారు. ఇవేవీ కొలిక్కి రాకపోవడంతో పార్టీ అధిష్టానం వాయిదా వేస్తూ వస్తోందిఇక కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల భర్తీది అదే పరిస్థితి. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రకటించి ఆ తర్వాత మూడు నెలలకు గానీ జీవోలు ఇవ్వలేదు. ఇప్పటికీ ఇంకా 40 శాతం ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవి ఎప్పుడు భర్తీ చేస్తారా అని నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు.ఇప్పటికే ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో..కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అయినా ఇస్తారా లేకపోతే తమ సంగతి ఇంతేనా అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట నేతలు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవి కోసం చాలామంది నేతలు గాంధీభవన్‌తో పాటు సీఎం, మంత్రుల చుట్టూ తిరుగుతున్నారుఎవరి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో నేతలంతా నీరసించి పోతున్నారు. కార్పొరేషన్ ఛైర్మన్లకు క్యాబినెట్ విస్తరణకు ముడిపడి ఉండటంతో.. వ్యవహారం కొలిక్కి రావడం లేదు. ఇక వ్యవసాయ మార్కెట్ కమిటీలది అదే పరిస్థితి. ఇప్పటివరకు సగం మార్కెట్లకే కమిటీలు వేశారు. మిగతావి అన్ని పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇలా ఇంకా చాలా పోస్టల భర్తీని పెండింగ్‌లోనే ఉంచారు ప్రభుత్వ పెద్దలు. పదవులు భర్తీ చేయకపోవడంతో పార్టీ కోసం పనిచేసిన నేతలు..సీట్లు త్యాగం చేసినవారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన తమకు మొండి చెయ్యి చూపిస్తున్నారని పార్టీ నేతలతో పాటు, ద్వితీయ శ్రేణి లీడర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి ఇన్ని నెలలు అవుతున్నా పదవుల భర్తీకి ఆలస్యం ఎందుకు అవుతుందో కనీసం సీనియర్లు అయినా క్లారిటీ ఇవ్వాలంటున్నారు. ఇలాఅయితే పార్టీ కోసం పనిచేయడం ఎలా అని ప్రశ్నిస్తున్నారట. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు,మున్సిపల్ ఎన్నికల కోసం పనిచేయాలంటే పదవులు ఇవ్వాలంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా పదవి లేకుండా పని చేయమనడం ఎంతవరకు సాధ్యం అవుతుందని పీసీసీ పెద్దలను నిలదీస్తున్నారట పార్టీ నేతలు.

# చురుగ్గా విమానాశ్రయ రహదారి పనులు

**భోగాపురం,తెలంగాణ దిశ:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్ళేం దుకు అవసరమైన అప్రోచ్ రోడ్డు రహదారి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతానికి 6కిలో మీటర్లు వరకు ఎటువంటి ఇబ్బందులూ లేకపోవడంతో చురుగ్గా సాగుతున్నాయి. మిగతా రహదారికి సంబంధించి పరిహారం విషయంలో విశాఖ భూసేకరణ ట్రిబ్యునల్ కోర్టులో కేసులు కొనసాగుతున్నాయి. విమానాశ్రయానికి జాతీయ రహదారి నుంచి వెళ్ళేందుకు ఉప్పాడపేట జంక్షను వద్ద నిర్మించనున్న ట్రంపెట్ నుంచి వెళ్లాలి. కానీ ఏ.రావివలస రెవెన్యూ పరిధిలో ఉన్న ఈ ట్రంపెట్ సమీపంలో ఇంకా రైతులకు పరిహారం ఇవ్వకపోవడంతో దీనికి 500 మీటర్లు దూరం నుంచి ప్రస్తుతం రోడ్డు పనులు సాగుతున్నాయి. అక్కడ నుంచి ఆరు కిలో మీటర్లు వరకు ఎటువంటి ఇబ్బందులూ లేకపోవడంతో ఇటీవలి ఈ రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు. 200 అడుగుల వెడల్పుతో రహదారి: జాతీయరహదారి నుంచి 500 మీటర్లు దూరం విడిచిపెట్టి అక్కడ నుంచి విమానాశ్రయానికి వెళ్ళేందుకు ప్రస్తుతం రహదారి పనులు జరుగుతున్నాయి. కెపిసి అనే నిర్మాణ సంస్థ ఈ పనులను చేపడుతోం ది. 22 మీటర్లు అంటే 200 అడుగుల వెడల్పుతో నాలుగులైన్లతో ఈ రహదారి పనులు జరుగుతున్నాయి. స్థానికుల వాహనాలు అటూ ఇటూ వెళ్ళే విధంగా అక్కడక్కడ అండర్‌పాస్‌లను సైతం నిర్మిస్తున్నారు. ఏ.రావివలస జగనన్న కాలనీ, గూడెపువలస మూడుగుళ్ళు సమీపంలో, పలుచోట్ల అండరర్ పాస్‌లు నిర్మాణం జరుగుతున్నాయి. ప్రస్తుతం మట్టి పనులు జోరందుకున్నాయి. అవసరమైన చోట కల్వర్టులను సైతం నిర్మిస్తున్నారు. ఇదే రహదారికి గూడెపువలస రెవెన్యూ పరిధిలో 20 ఎకరాలకు రైతుల నుంచి అనుమతి లభించింది. ఇటీవలి ఈ 20 ఎకరాలకు అవార్డ్ కూడా పాస్ చేశారు. విశాఖ ట్రిబ్యునల్ కోర్టులో కేసు పరిష్కారం కావడంతో త్వరలో రైతుల ఖాతాలోకి పరిహారం పడుతుందని గూడెపువలస గ్రామ సర్పంచ్ మట్టా ఆయ్యప్పరెడ్డి సమక్షంలో రైతులకు ఆర్‌డిఓ దాట్ల కీర్తి చెప్పడంతో రైతులు సమ్మతించారు. ఈ 20 ఎకరాల్లో కూడా అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.

## నిర్దేశిత ధరకు మించి

# ఇసుక విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్

- రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి
- జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి అనుమతి
- ఉదయం 8 నుంచి, సాయంత్రం 5 వరకు ఇసుకకు అనుమతి - జిల్లా కలెక్టర్



**పెద్దపలి,తెలంగాణ దిశ:** సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం,అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లనుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మనజిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్‌లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని, వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్‌లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి,ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్‌కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్‌ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400,సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500,ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు,రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.

# ఎపి బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు

### ముందస్తు సమాచారం ఇవ్వక పోవడంపై ఆగ్రహం - మరోమారు రెండు రాష్ట్రాల మధ్య పెరగనున్న వైరం

**విజయవాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వంతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపైప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని, అయితే అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది. ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనే వివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టంస్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. బుధవారం నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈసమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణా నదీ జలాల విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రైబ్యునల్స్‌లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు.పోలవరం ప్రాజెక్టు వల్ల ముప్పు అంశంపై కూడా హైదరాబాద్ ఐఐటీతో చేయిస్తున్న స్టడీ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు,వాటి అనుమతుల విషయంలో పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# మారనున్న మెట్రో ముఖచిత్రం..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్‌ను అనుసంధానం చేస్తూ 36 వరకు రోడ్డు మార్గాలు, నాలుగు చోట్ల రైలు మార్గాలు ఉన్నాయి. రోడ్డు, రైలు మార్గాలతో పాటు మెట్రో మార్గం కలిస్తే భవిష్యత్ ప్రజా రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండే అవకాశాలు న్నాయి. ఆదిశగానే సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర హైదరాబాద్ వైపు రెండు మెట్రో కారిడార్లు, దక్షిణ హైదరాబాద్ వైపు మరో కారిడార్‌కు డీపీఆర్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్రోరైలు సౌకర్యం ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలోని జేబీఎస్ నుంచి ఎంబీజీఎస్ మార్గంలో 11 కిలోమీటర్లు ప్రస్తుతం నగరవాసులకు అందుబాటులో ఉంది. రెండో దశలో చేపట్టబోయే జేబీఎస-శామీర్‌పేట (22 కి.మీ), ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), చాంద్రాయణ గుట్ట నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ టౌన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోపలి వరకు (35 కి.మీ), అదేవిధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు (40 కి.మీ).. ఇలా మొత్తం 115 కిలోమీటర్ల మెట్రో మార్గం ఉత్తర దిక్కున ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు నుంచి దక్షిణ దిక్కున ఉన్న ఫోర్త్ సిటీతో అనుసంధానం అవుతుంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు ఉత్తరాన ఉన్న శామీర్‌పేటనుంచి సికింద్రాబాద్, ముషీరాబాద్, ఎంజీబీఎస్, చార్మినార్ మీదుగా చాంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుంచి ఫోర్త్ సిటీ వరకు మెగా మెట్రో కారిడార్ అవతరించనుంది. హైదరాబాద్ మహానగరంలో ఉత్తర-దక్షిణ దిక్కులను కలిపే మెగా మెట్రో కారిడార్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్ స్టేషన్లు, ఎంఎంటీఎస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లురాకపో కలు సాగించే సికింద్రాబాద్, ఫలక్‌నుమా, బుద్వేల్, శంషా బాద్,అల్వాల్, బొల్లారం వంటి రైల్వే స్టేషన్‌లతో అనుసంధానం అవుతుంది. అంతర్జాతీయ విమానాశ్రయం. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమానాల నెట్‌వర్క్ కలిగిన విమానాశ్రయంతో కూడా ఈమెట్రో కారిడార్ కలిస్తే అన్ని రకాల ప్రజా రవాణా వ్యవస్థలు ఒకే మార్గంలో ఉండనున్నాయి.

# భవన నిర్మాణ అనుమతులు మరింత సరళం

**విజయవాడ,తెలంగాణ దిశ:** ఏపీలో భవన నిర్మాణాలు,లే ఔట్ల అనుమతుల జారీలో నిబంధన లు సులభతరం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ -2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్-2017 లో సవరణలు చేస్తూ వేరు వేరుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకొచ్చినట్టు మంత్రి నారాయణ చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని, సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకుఅనుకూలంగా ఉండేలా నిబంధనలు మార్పులు జీవోలు జారీ చేసినట్టు చెప్పారు.లే అవుట్లలో వేసే రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశారు. 500 చ.మీ.పైబడిన స్థలాల్లో చేపట్టే నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ లప్రమేయాన్ని తొలగిస్తున్నట్టు ప్రకటించారు.రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులను ఆనుకుని ఉన్న స్థలాలుడెవలప్ చేసేందుకు 12 మీటర్ల మేరకు సర్వీస్ రోడ్డు విడిచిపెట్టాలనే నిబంధన తొలగిస్తున్నట్టు ప్రకటిం చారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేశారు. వీటితో పాటు మరిన్ని నిబంధనలు సరళతరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా చేసేందుకు సంస్కరణలు చేపట్టి.. ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో లే అవుట్లలో రోడ్లకు గతంలో12 మీటర్లు ఉండగా.. ఇప్పుడు దానిని 9 మీటర్లకు తగ్గించారు. అలాగే 500 చదరపు మీటర్లు పైన స్థలాల్లో నిర్మాణాన్ని సెల్లారుకు అనుమతించారు. నేషనల్ హైవే, స్టేట్ హైవేలను ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధనను కూడా తొలగించారు. బ హుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేసింది ప్రభుత్వం. టీడీఆర్ బాండ్ల జారీ చేసే కమిటీ నుంచి రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లను తొలగించారు.ప్రజలకు, బిల్డర్లు, డెవలపర్లకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ వేర్వేరు జీవోలు జారీ చేసినట్లు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నిబంధనల్ని సులభతరం చేశామని.. అందరితో చర్చించి ఈ నిబంధనలు జారీ చేశామన్నారు. సంక్రాంతి కానుకగా ఈ జీవోలను తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు, కూటమి ప్రభుత్వం ఆ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

# వీధుల్లో గుంపులు గుంపులుగా కుక్కలు..

### నిత్యం ఆందోళన చెందుతున్న ప్రజలు..

#### సమస్యలను పట్టించుకోని మున్సిపల్ పంచాయితీ అధికారులు..



**భద్రాద్రి,తెలంగాణ దిశ:** ఇటీవల కుక్కల భారీన పడే వారి సంఖ్య రాష్ట్రంలో మండ లంలో రోజురోజుకు పెరుగుతుందిలోని వీధి కుక్కల దాడిలో ఒక చిన్నారులు ఉమ్మడి జిల్లాల్లో కూడా పలువురు చిన్నారులు గాయపడు తున్నారు ఈ నేపథ్యంలో పిల్లలు ఇంటి గేటు దాటి బయటకు వెళ్తే తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు మండలం మున్సిపాలిటీలో 22 వార్డులలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది కుక్కలు వీధులలో గుంపులు గుంపులుగా సంచరించడంతో భయాందోళన నెలకొంటుంది ఈ క్రమంలో మండలంలోని కూనవరం పీవీ కాలనీ మణుగూరు మున్సిపాలిటీ శేషగిరి నగర్ మున్సిపాలిటీలలో కుక్కలను అరికట్టేందుకు వాటికి వ్యాక్సిన్లు చేయించేందుకు ప్రణాళిక లేదు కానీ ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా ఉండాల్సిన మణుగూరులో ఆ పరిస్థితి లేదు మున్సిపాలిటీ అధికారులు ఏమి తమకు సంబంధం లేనట్లుగా వివాహ వ్యవహరిస్తున్నారువరిస్తున్నారు వ్యవహరిస్తున్నారు.

**ప్రజలు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం..:** మున్సిపాలిటీలో ఏ కార్యక్రమం చేపట్టిన గోప్యంగా ఉంచుతున్నారని ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు పనిచేసిన అనుభవం కలిగిన అధికారి మున్సిపాలిటీలో కీలక స్థానంలో పనిచేస్తుండడంతో పాలన సంక్షేమం మెరుగ్గా ఉంటుందని పట్టణ ప్రజలు ఆశించారు కానీ ఆచరణలో అది ఏమీ కనిపించడం లేదు ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు స్పష్టత లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం అవుతుంది రాష్ట్రమంతా పురపాలికాల్లో కుక్కల నియంత్రణకు చర్యలు చేపడుతున్న కొత్తగూడెంలో ఇప్పటివరకు ఉలుకు పలుకు లేదు.

**పాదాచార్యులు వణికి పోతున్నారు..:** మరొకవైపు కుక్కలు దాడులకు తెగబడుతున్నాయి రాత్రి పగలు తేడా లేకుండా వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి పట్టణంలో ప్రధానంగా సమితి సింగారం ఏరియా అంబేద్కర్ సెంటర్ కూనవరం ఏరియా మీద బస్తి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి కుక్కలు కరిస్తే రేబిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది దీంతో బయట కు వెళ్లాలంటే పాదాచార్యులు వణికి పోతున్నారు అంబేద్కర్ సెంటర్ పరిసర ప్రాంతాలలో చికెన్ షాపుల వద్ద కోళ్ళని కొట్టి వాటి పేగులు వాటి వ్యర్థాలను పడేయడంతో వాటిని ఆహారంగా తీసుకొని అనేక కుక్కలు జీవిస్తున్నాయని పచ్చి మాంసం తినడం మరిగిన కుక్కలు మనుషులు వెంట పడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా మున్సిపా లిటీ అధికారులు స్పందించి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని పట్టణవాసులు ప్రజా సంఘాలు కోరుకుంటున్నారు.

# రైతు భరోసా,రైతుబీమా పథకాలు ఎక్కడ : కౌశిక్‌రెడ్డి



**కరీంనగర్,తెలంగాణ దిశ:** సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడికిపోయాయని ప్రశ్నించారు. హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా, రైతుబీమా పథకాలు ఎక్కడఅనిసీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. అక్రమ కేసులతో కేటీఆర్‌ను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా-ఈ రేసు నిర్వహణకు ప్రపంచ దేశాలు పోటీపడతాయని చెప్పారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాలు రేసు నిర్వహణకు పోటీపడ్డాయి. కేటీఆర్ ఎంతో కష్టపడి హైదరాబాద్‌లో ఈ రేసును నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనను మరిపిస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణతో టెస్లా వంటి ఎన్నో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. ఓటుకు నోటు కేసులో దొంగ కాబట్టి..రేవంత్ అందరూ దొంగలే అనుకుంటున్నారని విమర్శించారు. అవినీతిఅనేదే లేనప్పుడు ఈడీ కేసు ఎలా పెడుతుందన్నారు. ఒకసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులను అరెస్టు చేసి రాష్ట్రాన్ని దోచుకోవాలని రేవంత్ చూస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయాడని, అందుకే నీది ఏ పార్టీ అని అడిగానని చెప్పారు. మా బట్టలు విప్పుతామంటే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో లేకుంటే వార్డు మెంబర్‌గా కూడా గెలవడంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కరీంనగర్ సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యేనైన తనను అంతా బెదిరించారని చెప్పారు. కరీంనగర్ ఆర్డీవో ఎవరో తనకు తెలియదని, ఆయన తనపై ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో మంత్రి డీకే అరుణని తిట్టలేదా, జూపల్లి కృష్ణారావుని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆయనపై కేసు పెట్టారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారే తనపై దాడి చేశాడన్నారు. సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని అధికారుల సమక్షంలో చెప్పిన సంజయ్ కుమార్‌ను డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు లేవని, పీడీ యాక్ట్ ఎలా పెట్టాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఒకవేళ పెట్టాలనుకుంటూ రేవంత్ రెడ్డితో మొదలు పెట్టాలన్నారు. 13 నెలల్లో అక్రమ అరెస్టులు తప్ప రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఒక్క హామీ నెరవేర్చకుండా 13 నెలలుగా రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. అవినీతే లేని ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. కాంగ్రెస్ చిల్లర చేష్టలతో బీఆర్ఎస్ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. కేటీఆర్, హరీశ్‌రావులపై మాట్లాడే స్థాయి మేడిపల్లి సత్యంకు లేదని విమర్శించారు.

# ఉద్యమాలే రైతులకు ఊపిరి

### భాగం హేమంతరావు




**ఖమ్మం,తెలంగాణ దిశ:** రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే ఊపిరిగా రైతులు పక్షాన నిలబడతాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు అన్నారు గుమ్మడిల్లి సైదారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తనికెళ్ల గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని ప్రసం గించారు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారుల వచ్చిన త ర్వాత వ్యవసాయ రంగం కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు నిరంతరం కుట్ర చేస్తున్నారనివారు ఆరోపించారు ఎన్నికల ముందు రైతులకు హామీలు ఇచ్చిన పాలకులు హామీలను విస్మరిస్తున్నారని వారు పేర్కొన్నారు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని సమరశీల పోరాటాలకు సమేతంగా వాళ్లని వారు పిలుపుని చ్చారు రైతు ఉద్యమాన్ని అనిసి వేసే కుట్రలు మానుకోవాలని లేకుంటే గల్లీ నుంచి ఢిల్లీ దాకా రైతుల ఐక్య ఉద్యమాలు కొన సాగిస్తామని వారు హెచ్చరించారు పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సమగ్ర వ్యవసాయ పంటల మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయాలని సాదా బైనామ ద్వారా రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని పంటల బీమా పథకం ఏర్పాటు చేసి అమలు చేయాలని ఏర్పాటు చేసి అమలు చేయాలని గ్రామ గ్రామాన వ్యవసాయ గోదాములు నిర్మించాలని రైతులకు హెల్త్ ఇన్సూరెన్స్ పది లక్షల వరకు వర్తింపు జరగలా కార్డు లు ఇవ్వాలనివారు ప్రభుత్వాన్ని కోరారు మహాసభలో జిల్లా అధ్యక్షులు కార్యదర్శి దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు సిపిఐ జిల్లా నాయకులు ఎర్రబాబు పివి రావు కూచిపూడి రవి సిపిఐ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య ఎస్టియు జిల్లా నాయకులు గడల భాస్కర్ గోపాలరావు రైతు నాయకులు పెద్దమల్ల రత్తయ్య లకావత్తు రాములు భాష నాగరాజు తదితరులు పాల్గొన్నారు తనికెళ్ల గ్రామ శాఖ రైతు సంఘం అధ్యక్షులుగా ఉమ్మడెల్లి సైదరావు ప్రధాన కార్యదర్శిగా లకావత్ రాములు ఉపాధ్యక్షులుగా ఆకుతోట శం కరరావు జి రామారావు బి రామారావు కోశాధికారి పొట్లపల్లి నరేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసరావు తో పాటు 13 మందిని సభ్యులుగా మహాసభను ఎన్నుకున్నారు.

# హర్యానా అధ్యక్షుడిపై ఆరోపణలు..!

ఛండీఘడ్: హర్యానా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ లాల్ బడోలీపై ఓమహిళ సంచలన ఆరోపణ చేసింది. ప్రముఖ గాయకుడు రాకీ మిట్టల్‌తో కలిసి తనపై అఘాయిత్యానికి పాల్పడ్డారని పేర్కొంది. ఈమేరకు హిమాచల్ ప్రదేశ్‌లోని కసౌలీ పోలీస్ స్టేషన్‌లో వారిద్దరిపై అత్యాచారం కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్ ప్రకారం, అత్యాచార ఘటన జూలై 7,2023న జరగగా, ఎఫ్ఐఆర్ డిసెంబర్ 13,2024న నమోదైం ది. కసౌలిపోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో, జూలై 3, 2023న ఇద్దరు స్నేహితులతో కలిసి హిమాచల్‌ను సందర్శించడానికి వచ్చినట్లు మహిళ ఫిర్యాదులో పేర్కొంది. ఆమె బస చేసిన హోటల్‌లో మోహన్ లాల్ బడోలీ, రాకీ మిట్టల్ కూడా ఉన్నారు. సాయంత్రం 7 గంటలకు బయటకు వెళుతుండగా, మోహన్ లాల్ బడోలీ తనను తాను గొప్ప రాజకీయ నాయకుడిగా, రాకీ మిట్టల్ గొప్ప గాయకుడిగా పేర్కొన్నారు. అనంతరం మహిళలిద్దరినీ తన గదిలోకి తీసుకెళ్లి మద్యం తాగించారని మహిళ ఆరోపించింది.బడోలి, మిట్టల్ కూడా తన అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలు తీశారని ఆ మహిళ ఆరోపించింది. అలాగే బయటకు వెళ్లేటప్పుడు నోరు విప్పితే చంపేస్తామని, ఈ ఫొటోలు,వీడియోలు వైరల్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని సదరు మహిళ పేర్కొంది. అనంతరం మద్యం తాగించి అఘాయిత్యానికి పాల్పడ్డట్లు తెలిపింది. మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హిమాచల్ పోలీసులు మోహన్ లాల్ బడోలి, రాకీ మిట్టల్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ విషయంలో మోహన్ లాల్ బడోలీ, రాకీ మిట్టల్ స్పందించలేదు. కాగా, ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని, హర్యానా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గతంలో సోనిపట్ జిల్లా రాయ్ స్థానం నుండి బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోహన్ లాల్ బడోలీకి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. అతని నాయక త్వంలో, ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, బీజేపీ మూడవసారి హర్యానాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# నారి నారి నడుమ సరాగాలు...



హీరో శర్వానంద్ నటిస్తున్న రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటైర్టైనర్ 'నారి నారి నడుమ మురారి'. సంయుక్త మీనన్, సాక్షి విద్య కథానాయికలు. రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మాతలు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తికావచ్చింది. ఈ సందర్భంగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్ట నున్నారు. ఏప్రిల్ 7న 'దర్శనమే..' అంటూ సాగే ఈ సినిమాలోని తొలిపాటను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సాంగ్ పోస్టర్‌లో శర్వానంద్, సంయుక్త రొమాంటిక్ మోడ్‌లో బైక్ రైడ్‌ని ఆస్వాదిస్తూ కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కథ: భాను భోగవరపు, మాటలు: నందు సవిరిగాన, కెమెరా జ్ఞానశేఖర్ వి.ఎస్, యువరాజ్, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, సహనిర్మాత: అజయ్ సుంకర, నిర్మాణం: ఏకె ఎంటైర్టైన్మెంట్స్, అడ్వంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లిమిటెడ్.

# బేబీ బిజీ బిజీ..

'బేబీ'.. అనగానే ముందు గుర్తొచ్చే రూపం వైష్ణవి చైతన్య. ఆ ఒక్క సినిమాతో రెండు తెలుగురాష్ట్రాల యువతనీ తనవైపు తిప్పుకున్నది ఈ అచ్చతెలుగందం. దీపం ఉండగానే ఇల్లు చక్కబె ట్టుకునే తత్వం కాదు వైష్ణవి చైతన్యది. 'బేబీ' తర్వాత సినిమాలు క్యూ కట్టినా.. ఆచితూచి అడుగులు వేస్తూ.. నచ్చిన పాత్రలనే ఎంచుకుంటూ ఓ ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నది ఈ అందాలభా మ. సిద్ధు జొన్నలగడ్డకు జోడీగా ఆమె నటించిన 'జాక్' సినిమా ఏప్రిల్ 10న విడుదల కానుంది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆమె ద్విపాత్రాభినం చేయస్తున్నట్టు సమాచారం. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక హీరోయిన్‌కి ద్విపాత్రాభినయం చేసే అవకాశం రావడం అరుదే. ఆ అరుదైన ఛాన్స్‌ని వైష్ణవి కొట్టేసింది. ఈ సినిమా తర్వాత సూపర్‌హిట్ వెబ్‌సిరీస్ '90 ఏ మిడిల్‌క్లాస్ బయోపిక్' సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో ఆనంద్ దేవరకొండకు జోడీగా వైష్ణవి నటించనున్నది. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇలా బడా సంస్థలు నిర్మిస్తున్న చిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తూ బిజీబిజీగా ఉన్నది వైష్ణవి చైతన్య. తాజాగా ఈ తెలుగమ్మాయి ఓ ఫొటోషూట్‌లో పాల్గొన్నది. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ కూడా చేసింది. ఈ ఫొటోల్లో యువరాణిలా మెరిసిపోతున్న వైష్ణవి చైతన్యను చూడొచ్చు.



# రీఎంట్రీ బాలయ్య సినిమాతోనే?




ఎన్టీఆర్ బయోపిక్స్ కథానాయకుడు, మహానాయకుడు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరవయ్యారు బాలీవుడ్ నటి విద్యాబాలన్. ఆ చిత్రాల్లో ఆమె ఎన్టీఆర్ సతీమణి బసవతారం పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ తెలుగు తెరపై విద్యాబాలన్ కనిపించలేదు. అయితే.. మళ్లీ ఆమె టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నారనేది లేటెస్ట్ న్యూస్. అది కూడా బాలయ్య సినిమాతోనేనట. ప్రస్తుతం బ్లాక్‌బస్టర్ 'అఖండ' సీక్వెల్ 'అఖండ – తాండవం' షూటింగ్‌లో బాలయ్య బిజీగా ఉన్న విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో విద్యాబాలన్ ఓ కీలక పాత్ర పోషించనున్నారట. ఇందులో కథ రీత్యా ఓ పవర్‌ఫుల్ పొలిటికల్ లీడర్ పాత్ర ఉందట. ఆ పాత్రకోసం విద్యాబాలన్‌ని బోయపాటి సంప్రదించారనీ, కథ, పాత్ర విన్న తర్వాత ఆమె చేయడానికి అంగీకరించారని సమాచారం. స్టార్‌హీరోయిన్ విద్యాబాలన్‌తో ఆ పాత్ర చేయిస్తున్నారంటే.. కచితంగా కథలో కీలకమైన పాత్రే అయ్యుంటుదని ప్రేక్షకులు భావిస్తున్నారు. ఇప్పటికే ఇందులో సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇప్పుడు విద్యాబాలన్ కూడా తోడవ్వడంతో.. 'అఖండ–తాండవం' చిత్రానికి బాలీవుడ్‌లోనూ క్రేజ్ ఏర్పడటం ఖాయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నిరాశపర్చిన రష్మిక సికిందర్



ఈ మధ్య కాలంలో సల్మాన్ ఖాన్ మూవీకి ఇంత తక్కువ ఓపెనింగ్స్ రావడం ఇదే అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నారు. సల్లూభాయ్ గత చిత్రాలు "బజరంగీ భాయిా జాన్, కిక్, దబాంగ్, టైగర్ జిందా హై, సుల్తాన్, భరత్, ప్రేమ్ రతన్ ధన్ పాయో, ఏక్ థా టైగర్, టైగర్ – 3" చిత్రాలకు ఇంతకంటే మంచి ఓపెనింగ్స్ వచ్చాయంటున్నారు. సల్మాన్ తోటి హీరోలు చాలామంది ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్ లో చేరితే సల్మాన్ మాత్రం ఆ విషయంలో వెనకబడి పోయారంటున్నారు. షారుఖ్ ఖాన్ 'పఠాన్, జవాన్' చిత్రాలతోనూ, రణబీర్ కపూర్ 'యానిమల్'తోనూ, సన్నీ డియోల్ 'గద్దర్ –2'తో, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంతో రూ. 500 కోట్ల మైలురాయిని దాటేశారు. చివరకు గత యేడాది వచ్చిన హారర్ మూవీ 'స్త్రీ –2' సైతం రూ. 500 కోట్ల కబ్ లో చేరిపోయింది. కానీ సల్మాన్ ఇంకా ఆ మ్యాజిక్ ఫిగర్ ను అందుకోలేకపోతున్నారు. విశేషం ఏమంటే రశ్మిక మందణ్ణ ఇప్పటికే ఆ మైలురాయిని మూడు చిత్రాలతో దాటేసింది. ఆమె నటించిన 'యానిమల్, పుష్ప –2, ఛావా' లు రూ. 500 కోట్ల కబ్ల్ లో చోటు సంపాదించుకున్నా యి. కానీ ఇప్పుడీ 'సికందర్' మాత్రం రూ. 500 కోట్ల గ్రాస్ ను దాటడం కష్టమనే అంటున్నారు. ఆదివారంతో పోల్చితే... సోమవారం ఈద్ పండగ సెలవు కాబట్టి కొంత కలెక్షన్స్ పెరిగే ఛాన్స్ లేకపోలేదు. అయితే పులి మీద పుట్రలా ఇప్పటికే ఈ సినిమా ఆన్ లైన్ లో పైరసీ అయి చక్కర్లు కొడుతోందని బాలీవుడ్ వర్గాలు మొత్తుకుంటున్నాయిస్టార్ హీరోయిన్ రశ్మిక మందన్నా కెరీర్ అప్రతిహతంగా సాగిపోతోంది. వరుస విజయాలతో ముందుకు పోతున్న రశ్మికకు ఆ మధ్య వచ్చిన 'గుడ్ బై', 'మిషన్ మజ్ను' వంటి సినిమాలు నిరాశకు గురి చేశాయి. అయితే.. 2023 చివరిలో వచ్చిన రణబీర్ కపూర్ 'యానిమల్'తో మళ్ళీ ఒక్కసారిగా రశ్మిక మందణ్ణ కెరీర్ ఊపందుకుంది. ఆతర్వాత యేడాది 2024 డిసెంబర్‌లో వచ్చిన 'పుష్ప–2' ఆ యేడాది అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన మూవీగా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఇక ఈ యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'ఛావా' సినిమా జాతీయ స్థాయిలో రశ్మిక మందణ్ణకు ప్రేక్షకులు నీరాజనాలు పట్టేలా చేసింది. ఆ రకంగా రశ్మిక హ్యాట్రిక్ ను సాధించింది. సల్మాన్‌ఖాన్ మూవీ 'సికందర్' ఆమెను తీవ్ర నిరాశకు గురి చేసింది.

# ఏ వైపు మంచిది?



చక్కటి ఆరోగ్యానికి చిక్కటి నిద్ర ఎంతో అవసరం. లేకుంటే.. అనారోగ్యాల పాలవ్వడం ఖాయం! ఈ విషయంలో నిద్ర ఒక్కటే కాదు.. నిద్రపోయే భంగిమ కూడా ఎంతో కీలకం. అందులోనూ ఎడమవైపు తిరిగి పడుకుంటే.. ఎంతో ప్రయోజనకరం.

రకరకాల మనుషులు.. రకరకాలుగా నిద్రిస్తుంటారు. కొందరు వెల్లకిలా పడుకుంటే.. మరికొందరు బోర్లా పడుకుంటారు. కొందరు కుడివైపు వాలితే.. ఇంకొందరు ఎడమవైపునకు ఒరుగుతుంటారు. వీటన్నిట్లోకి.. ఎడమవైపు తిరిగి పడుకోవడమే ఆరోగ్యానికి ఎంతో మేలని అంటున్నారు నిపుణులు.

ఇలా పడుకోవడం వల్ల భవిష్యత్తులోనూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని చెబుతున్నారు. ఎడమవైపు తిరిగి పడుకోవడం గుండెకు ఎంతో మేలుచేస్తుంది. గుండె ఎడమ వైపునే ఉంటుంది కాబట్టి, అదే దిశలో పడుకుంటే గురుత్వాకర్షణ వల్ల ఎలాంటి ఇబ్బందుల్లేకుండా గుండెకు రక్త సరఫరా అవుతుంది. ఫలితంగా గుండెపై ఒత్తిడి తగ్గిపోతుంది.

గురక సమస్య తగ్గాలంటే.. ఎడమవైపు తిరిగి పడుకోండి. శ్వాస తీసుకోవడం కూడా సులభం అవుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తిన్న ఆహారం జీర్ణం కాగా, మిగిలిన వ్యర్థాలు, టాక్సిన్లన్నీ పేగుల్లోనే ఉండిపోతాయి. కుడివైపు కన్నా ఎడమవైపు తిరిగి పడుకున్నప్పుడే.. అవన్నీ సులభంగా కిందికి వెళ్లిపోతాయి.

ఇక ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల.. వీపు, నడుము, వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. మంచి నిద్ర పడుతుంది. ముఖ్యంగా.. గర్భిణులు ఇలా పడుకోవడం వల్ల పిండానికి రక్త ప్రసరణ మెరుగవుతుంది. ఆరోగ్యానికి ఎంత మంచిదైనా..

ఎప్పుడూ ఒకే వైపు తిరిగి పడుకోలేం. అందుకే కాసేపు కుడివైపు, వెల్లకిలా పడుకున్నా.. వీలైనంత ఎక్కువ సమయం ఎడమ వైపు తిరిగి పడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అరిగిన కీళ్లకు కణాలతో వైద్యం



మోకాళ్ల నొప్పులు వృద్ధాప్య సమస్యల్లో ఒకటిగా చెప్పుకొనేవారు. అదంతా ఒకప్పుడు. ఇప్పుడు నలభై ఏళ్లకే మోకాళ్లే కాదు ఇతర కీళ్లలోనూ నొప్పులతో తిప్పలు పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఈ సమస్యకు సకాలంలో చికిత్స చేయకపోతే శస్త్ర చికిత్స చేయాల్సిందే. ప్రారంభంలోనే పీఆర్‌పీ థెరపీతో కీళ్ల నొప్పులకు చెక్ పెట్టొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ కీళ్ల నొప్పులకు కారణాలు ఏమిటి? నొప్పికి ముందే వాటిని ఎలా గుర్తించాలి? ఆపరేషన్ లేకుండానే పీఆర్‌పీ థెరపీతో ఎలా నివారించవచ్చో నేటి ఊపిరిలో తెలుసుకుందాం. కీళ్ల నొప్పులు వయసుతో సంబంధం ఉన్న వ్యాధుల్లో ఒకటిగా వైద్యులు గుర్తించారు. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పులతో కీళ్ల నొప్పులకూ వయోసడలింపు వచ్చేసింది. అరవైకి ఇరవై ఏళ్ల ముందే మోకాళ్ల నొప్పులు బాధిస్తున్న వారు నానాటికీ పెరుగుతున్నారు. మోకీళ్లే కాదు భుజం నొప్పి, వెన్నునొప్పి, తుంటి నొప్పి ఇలా శరీరంలోని కీళ్ల నొప్పులతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కీళ్ల నొప్పులకు జీవనశైలి, ఆహారమే కాదు నిర్లక్ష్యమూ ఓ కారణమే.

మోకాలి నొప్పులు: కొందరిలో మోకాలి కీలులోని కార్టిలేజ్ అరుగుతుంది. దీని వల్ల కీళ్లలోని ఎముకల మధ్య రాపిడి జరుగుతుంది. అప్పుడు కీలులో నొప్పి కలుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఈ నొప్పి వల్ల రోగి లేవడం, నడవడం కష్టంగా ఉంటుంది. వయసు రీత్యా వచ్చే ఈ సమస్యను ప్రారంభదశలోనే గుర్తించి, పీఆర్‌పీ థెరపీ చేస్తే.. సర్జరీ అవసరమే ఉండదు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే, రోగం ముదిరిన తర్వాత చికిత్స చేయాలంటే శస్త్ర చికిత్స ద్వారా కీలు మార్పిడి చేయడమే పరిష్కారం.

భుజం నొప్పి: భుజాల్లోని టెండాన్ (ఎముకను అతుక్కుని ఉండే కం డరాల అంచు)కు పగుళ్లు రావడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది. అంటే ఎముకను అతుక్కునే కండ రం చివరి భాగం దెబ్బతిని, ఎర్రగా మారుతుంది. అందువల్ల భుజంలో నొప్పి కలుగుతుంది. చేతిని అటూ, ఇటూ, పైకి, కిందికి కదిలించేటప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే చేయి కదిలించడం కష్టం. చేతిని కదల్చలేని 'ఫ్రాజన్ షోల్డర్' అంటారు. ఈ సమస్యను సకాలంలో గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో నివారిం చవచ్చు. నిర్లక్ష్యం చేస్తే సర్జరీ తప్పదు.

ఎవ్యాస్క్యులర్ నెక్రోసిస్ ఆఫ్ హిప్: కరోనా చికిత్సలో స్టెరాయిడ్స్ వినియోగించడం వల్ల ఈ సమస్యతో బాధపడే రోగుల సంఖ్య కోవిడ్ తర్వాత పెరిగింది.

స్టెరాయిడ్స్ వాడితే తుంటిలోని కీళ్లలో రక్త ప్రసరణ తగ్గుతుంది. తుంటిలోని ఎముక కుళ్లుతుంది. నొప్పి తీవ్రంగా బాధిస్తుంది. తుంటిని కదిలించలేరు. ఈ సమస్య చిన్న వయసులో వస్తే వారికి పీఆర్‌పీ చికిత్స ఉత్తమమైన పద్ధతి.

టెన్నిస్ ఎల్బో సమస్య: మోచేతిలోని ఒక చిన్న ఎముకతో ఐదు కండరాలు అనుసంధానమవుతాయి. ఈ కండరా లను 'కామన్ ఎక్స్‌టెన్షన్ టెండాన్'అంటారు. ఆట లు ఆడినప్పుడు, ఏదైనా దెబ్బ తగిలినప్పుడు ఆ కండరాలు ఎముకతో అనుసంధానమైన చోట పగుళ్లు ఏర్పడతాయి. అందువల్ల తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఆటలు ఆడలేరు. అలాంటి వారికి శస్త్ర చికిత్స అందుబాటులో లేదు. వారికి పీఆర్‌పీ థెరపీతో ఉపశమనం ఉంటుంది.


అరికాళ్లలో నొప్పి:అరికాళ్లలో నొప్పి (మడమ నొప్పి)ని 'ప్లాంటార్‌ఫేషి ఐటీస్' అంటారు. ఎక్కువగా నడవడం వల్ల, చెప్పులు లేకుండా పనిచేయడం వల్ల, గరుకు ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవడ టం వల్ల మడమలో ప్లాంటర్ పొర తెగుతుంది. అప్పుడు మడమ (అరికా ళ్ల)లో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. నడవడం కష్టమవుతుంది. ఈ సమస్యకు కూడా సర్జరీ లేదు. పీఆర్‌పీ థెరపీ చక్కటి పరిష్కారం.

ప్రారంభ దశలో..: కొంతమంది 30 నుంచి 40 ఏళ్ళ మధ్య వయసులో జాయింట్ పెయిన్స్ వస్తే.. అవగాహన లేక పట్టించుకోరు. ఉపశమనం కోసం ఆయింట్‌మెంట్లు రాసుకుంటారు. నూనెలతో మర్దనా చేసుకుంటారు.

కొంతమంది నొప్పుల మాత్రలు వాడతారు. ఇవి వాడటం వల్ల తాత్కాలిక ఉపశమనం కలుగుతు ంది. కొన్నిరోజుల తర్వాత సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. ఇంకొందరు కొన్ని ప్రత్యేక వ్యాయామాల ద్వారా తగ్గించుకోవచ్చని ప్రయత్నాలు చేస్తుంటారు. వ్యాయామాలతో కీళ్ల నొప్పులు తగ్గకపోవడమే కాకుండా తీవ్రమవుతాయి.

అందుకని తరచూ నొప్పులు వచ్చినా లేక దీర్ఘకాలంగా నొప్పులు బాధిస్తున్నా వైద్యులను సంప్రదించాలి. ఎక్స్‌రే లేదా స్కానింగ్ తీయించుకోవాలి. ఇబ్బందిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో ఆదిలోనే సమస్యకు అడ్డుకట్ట వేయవచ్చు. కీళ్ల సమస్యల లక్షణాలు: కీళ్లలో తీవ్రమైన నొప్పి రావడం, 15 రోజుల పాటులేదా తరచూ నొప్పి ఉంటే కీళ్లలో డ్యామేజ్ ఉందేమోనని అనుమానించాలి. కీళ్లను కదిలించలేకపోవడం, కీళ్లలో వాపు.

మణికట్టు, భుజం, చీలమండ, భుజంలో తీవ్రమైన నొప్పి పీఆర్‌పీ థెరపీ ఎలా చేస్తారు?: 'ప్లేట్‌లెట్స్ రిచ్ ప్లాస్మా' థెరపీని 'పీఆర్‌పీ థెరపీ' అంటారు. ఇది పాత చికిత్సా పద్ధతే! కొన్ని కారణాల వల్ల ఈ పద్ధతి ప్రాచుర్యంలో లేదు. ఐదారేళ్ల నుంచి ఈ చికిత్సా విధానానికి ఆదరణ పెరుగుతున్నది. ఈ థెరపీ గురించి అనేక పరిశోధనలు జరిగాయి. మెరుగైన ఫలితాలు గుర్తించడంతో దీనికి మళ్లీ డిమాండ్ పెరిగింది. ఈ పీఆర్‌పీ చికిత్సా పద్ధతిలో రోగి నుంచి 20 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. ఆ రక్తాన్ని ఒక టెస్ట్ ట్యూబ్‌లో నింపిన తర్వాత పీఆర్‌పీ సెంట్రిఫ్యూజ్ మెషిన్‌లో తిప్పుతారు. రక్తం నుంచి 'గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్' వేరవుతాయి. ఈ సెల్స్‌ను దెబ్బతిన్న కీలు



భాగంలోకి ఇంజెక్షన్ ద్వారా ఇస్తారు. కార్టిలేజ్ దెబ్బతిన్న భాగంలోకి గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్'ని పంపడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. కార్టిలేజ్ రీ మోడలింగ్ (పునరుత్పత్తి) జరుగుతుంది. ఈ విధంగా సమస్య తీవ్రతను బట్టి రెండు లేదా మూడు సార్లు పీఆర్‌పీ థెరపీ చేయాల్సిన అవసరం ఉంటుంది. థెరపీ అనంతరం మూడు నుంచి నాలుగు నెలలపాటు వైద్యుల పరిశీలన (ఫాలో అప్) అవసరం. థెరపీ అనంతరం కొన్ని జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటించాలి. వైద్యులు సూచించిన వ్యాయామాలు చేయాలి. క్రీడల్లో గాయపడ్డ వారికి కూడా పీఆర్‌పీ థెరపీ మంచి ఫలితాలు ఇస్తుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215